



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 91 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం బుధవారం 11 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 91 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM WED 11 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## అవిశ్వాసం తేలేదాకా
# కుర్చీ ఎక్కను..
### స్పీకర్ ఓం బిర్లా సంచలన నిర్ణయం!

- లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా విపక్షాల అవిశ్వాస తీర్మానం నోటీసు
- ఈ విషయం తేలేదాకా విధులకు దూరంగా ఉంటానన్న ఓం బిర్లా
- ఇది తన నైతిక బాధ్యత అని, చర్చ జరగాల్సిందేనని స్పష్టం చేసిన స్పీకర్
- మార్చి 9న అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగే అవకాశం

- మిగతా 2లో



## కాంగ్రెస్ నేతలపై రూ. 500 కోట్లకు
# పరువునష్టం దావా వేసిన అసోం సీఎం

- హిమంత, ఆయన కుటుంబం 12 వందల ఎకరాల భూమిని ఆక్రమించారన్న కాంగ్రెస్ నేతలు
- తన పరువుకు భంగం కలిగించే ఆరోపణలు చేశారన్న హిమంత
- జితేంద్ర సింగ్, భూపేంద్ర సింగ్ బఘేల్, గౌరవ్ గొగోయ్ లపై దావా వేశానన్న సీఎం

- మిగతా 2లో



# ఏపీకి మరో వందేభారత్...
## కేంద్రాన్ని కోరిన సీఎం చంద్రబాబు

- ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీ రైల్వే ప్రాజెక్టులపై సమగ్ర వినతిపత్రం అందజేత
- బెంగళూరు-చెన్నై హైస్పీడ్ రైలును తిరుపతితో కలపాలని విజ్ఞప్తి
- దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏప్రిల్ 1 నుంచి ప్రారంభించాలని కోరిక
- విజయవాడ-బెంగళూరు మధ్య తిరుపతి మీదుగా వందేభారత్ ఏర్పాటుకు వినతి





పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలో రైల్వే వ్యవస్థను సమూలంగా బలోపేతం చేసే లక్ష్యంతో పలు కీలక ప్రాజెక్టులు, కొత్త సర్వీసులు, మౌలిక వసతుల కల్పనపై ఆయనతో చర్చించారు. ఈ మేరకు సమగ్రమైన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. విజయవాడ-బెంగళూరు మధ్య తిరుపతి మీదుగా వెళ్లేలా వందేభారత్ రైలును కేటాయించాలని కోరారు.ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు హైస్పీడ్ రైల్ కారిడార్లను ఏపీని తాకుతూ ప్రకటించడంపై చంద్రబాబు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. ఇదే సమయంలో, బెంగళూరు-చెన్నై హైస్పీడ్ రైలు మార్గాన్ని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తిరుపతికి అనుసంధానం చేయాలని ప్రత్యేకంగా కోరారు. విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలను వచ్చే ఏప్రిల్ 1వ తేదీ నుంచే ప్రారంభించేలా తక్షణమే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

- మిగతా 2లో



## "హలో ఇండియా"
# అంటూ జగన్ మరో ట్వీట్

- శ్రీశైలంలో శివభక్తులపై లాఠీచార్జ్ చేశారన్న జగన్
- ఆలయాల నిర్వహణలో టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శ
- తిరుపతి, సింహాచలం ఘటనలను ప్రస్తావించిన వైసీపీ అధినేత
- ప్రచారానికే తప్ప ప్రభుత్వానికి బాధ్యత లేదని ఆరోపణ
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారంటూ ప్రశ్నించిన జగన్

పెన్ పవర్ డెస్క్: శ్రీశైలంలో శివమాల ధరించిన భక్తులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారంటూ వైసీపీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వ పాలనలో ఆలయాలకు వెళ్లే భక్తులకు భద్రత కరువైందని, భక్తితో యాత్రలు చేసేవారు నేడు భయంతో ఆలయాలకు వెళ్లాల్సిన దారుణ పరిస్థితులు నెలకొన్నాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వ ఘోర వైఫల్యాల వల్లే పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం అవుతున్నాయని మండిపడ్డారు. ఈ మేరకు "హలో ఇండియా" అంటూ ట్వీట్ చేశారు. "శ్రీశైలం ఆలయంలో శివమాల ధరించిన భక్తులపై పోలీసుల లాఠీఛార్జ్ ప్రభుత్వ యంత్రాంగ వైఫల్యానికి పరాకాష్ఠ. ఏటా మహాశివరాత్రికి పాదయాత్రగా వచ్చే భక్తుల సౌకర్యార్థం ఇచ్చే సమయాన్ని ఏడు రోజులకు కుదించారు. దీనివల్ల భక్తులు భారీగా తరలివస్తారని తెలిసినా, అధికారులు కనీస ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారు. తాగునీరు, క్యూలైన్ల నిర్వహణ,

- మిగతా 2లో

## లిబియా తీరంలో వలసదారుల పడవ మునక..
# 53 మంది మృతి



- లిబియా తీరంలో రబ్బరు బోటు బోల్తా
- 55 మంది వలసదారులలో 53 మంది మృతి
- మృతుల్లో ఇద్దరు పసిపిల్లలు కూడా ఉన్నట్లు వెల్లడి
- ఈ ఏడాది మధ్యధరా సముద్రంలో 500 మంది మరణించినట్లు ఐఓఎం అంచనా
- లిబియాలో నెలకొన్న అరాచకమే కారణమంటున్న నిపుణులు

- మిగతా 2లో




## వరల్డ్ బ్యాంక్ ర్యాంకింగ్స్ లో
# భారత్ పైపైకి!


- గత ఐదేళ్లలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో 79 స్థానాలు మెరుగు
- పార్లమెంటులో వెల్లడించిన కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద
- 'డూయింగ్ బిజినెస్' బదులు వరల్డ్ బ్యాంక్ కొత్త 'బీ-రెడీ' అసెస్‌మెంట్
- 2026 నివేదికలో భారత్‌కు చోటు కల్పించనున్నట్టు వెల్లడి
- సంస్కరణల ద్వారా 47,000కు పైగా నిబంధనల భారం తగ్గింపు

- మిగతా 2లో

# విశాఖ వాసులకు గుడ్ న్యూస్..
## మెట్రో రైలు ప్రాజెక్టుకు పచ్చజెండా

- విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం
- సీఎం చంద్రబాబుతో భేటీలో స్పష్టం చేసిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్
- పెరుగుతున్న ట్రాఫిక్, భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రభుత్వ ప్రతిపాదన

- మిగతా 2లో






## చంద్రబాబు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారు

- తిరుమల లడ్డూపై సిట్ రిపోర్ట్ పై చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న భూమన
- స్వాములను భయపెట్టి లేఖలు రాయిస్తున్నారని మండిపాటు
- రెడ్ బుక్ పాలన పెద్ద జీయర్ స్వామి వరకు వెళ్లిందని విమర్శ

- మిగతా 2లో

## వాటర్ మార్క్ తప్పనిసరిగా
# వేయాలి...
### ఏఐ కంటెంట్‌పై కేంద్రం సంచలన ఉత్తర్వులు

- ఏఐ' కంటెంట్ దుర్వినియోగంపై సోషల్ మీడియాకు కేంద్రం కీలక ఆదేశాలు
- చట్టవిరుద్ధమైన అంశాలను నిరోధించడానికి ఆటోమేటెడ్ సాధనాలు ఉండాలన్న కేంద్రం
- ఏఐ జనరేటెడ్ కంటెంట్‌కు లేబుల్ వేయాలని ఆదేశం
- దుర్వినియోగం చేస్తే పడే పెనాల్టీలు, శిక్షల గురించి అవగాహన కల్పించాలన్న కేంద్రం

- మిగతా 2లో





## తిరుమల కల్తీ లడ్డూ కేసులో కీలక మలుపు..
# రూ. 234 కోట్ల హవాలా.. రంగంలోకి దిగిన ఈడీ

- దేశ వ్యాప్తంగా కలకలం రేపుతున్న తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం
- సిట్ నివేదికతో రంగంలోకి దిగిన ఈడీ
- మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద అధికారికంగా విచారణ ప్రారంభం

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# అజరామరం ఆ గానం

భారతావనిలో ఎందరో గాయకులు ఉద్భవించారు. ఎందరో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. కాని సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఘనత ఘంటసాల మాస్టారుకే దక్కుతుంది. ప్రముఖ గాయకులుగా, తెలుగు సినీ సంగీత దర్శకులుగా, జైలు కెళ్ళిన స్వాతంత్ర్య సమర యోధులుగా ఎనలేని కీర్తినార్జించిన గాన గంధర్వుడు తెలుగువాడు కావడం గర్వకారణం. 1922 డిసెంబర్ 4న గుడివాడ సమీప చౌటపల్లి గ్రామంలో ఘంటసాల సూర్యనారాయణ, రత్నమ్మలకు జన్మించిన వేంకటేశ్వరరావు నామాంకితుడైన ఘంటసాల, బాల్యం నుండే సంగీతం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. కచేరీలలో తండ్రి మృదంగం సహకారం అందించడానికి వెళుతూ, కుమారుడిని భుజంపై ఎత్తుకుని పాటలు పాడుకుంటూ తీసుకెళ్ళేవారు. కచేరీలలో నాట్యం చేస్తూ, బాల భరతుడు అనిపించు కున్నారు, తాము గొప్ప సంగీత విద్వాంసుడు కావాలనే తమ 11వ ఏట మరణించిన తండ్రి ఆకాంక్షను సాకారం చేయ దృఢ సంకల్పులై, ఒకసారి ఒక సంగీత కచేరీలో పోటీపడి ఓటమి చెందగా, పట్టుదల మరింత పెరిగి, గురుకులాలలో చేరి, కట్టుబాట్లకు తట్టుకోలేక తిరిగి వచ్చేసారు. కొందరు విద్వాంసుల ఇళ్ళల్లో బట్టలుతికి, వంటచేసి, సంగీతా భ్యాసం చేసి, తర్వాత తమ దగ్గరున్న నలభై రూపాయల విలువైన బంగారు ఉంగరాన్ని కేవలం ఎనిమిది రూపాయలకే విక్ర యించి, ఆంధ్రరాష్ట్రంలోని ఏకైక సంగీత కళాశాల ఉన్న విజయ నగరానికి చేరుకున్నారు. రోజుకో ఇంటిలో భోజనం చేస్తూ, జోలెకట్టి అడుక్కుంటూ, ఎల్లమ్మ గుడిలో తల దాచుకున్న ఘంటసాలను పట్రాయని సీతారామశాస్త్రి యాదృచ్ఛికంగా చూడడం, తన ఇంట ఉచితంగా శిక్షణ నివ్వడానికి శాస్త్రి అంగీకరించడం ఘంటసాల జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన. పేదవాడైన శాస్త్రి, ఘంటసాలకు మధూకర (ఉంఛ వృత్తి) నేర్పించారు. తర్వాత కళాశాలలో చేరి, 4ఏళ్ళ కోర్సును రెండేళ్లకే పూర్తి చేశారు. కొన్నాళ్ళు విజయ నగరంలో కచేరీలు చేసి స్వగ్రామం చౌటపల్లికి చేరుకుని, ఉత్సవాలలో, వివాహ తదితర సందర్భాలలో గాన కచేరీలు చేసి, పాఠాలు నేర్పారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, రెండేళ్ళు అలీపూర్ జైల్లో కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1944 మార్చి 4న తమ మేనకోడలు సావిత్రిని పరిణయమాడారు. తమ వివాహ సందర్భంలో స్వయంగా సంగీత కచేరీ చేశారు. అత్తవారి ఊరిలో సముద్రాల రాఘవాచారిని కలవగా, ఆయన సూచనపై, రెండు మాసాలు కచేరీలు చేసి, సమకూర్చుకున్న డబ్బుతో, అప్పు చేసి మద్రాసుకు చేరుకున్నారు. రాఘవాచారి ద్వారా నాటి సినీ ప్రముఖులైన చిత్తూరు నాగయ్య, బి.ఎన్.రెడ్డిల సమక్షంలో పాటలు పాడి, ప్రశంసాపాత్రు లైనారు. పానగల్ పార్కులో నిద్రిస్తూ సముద్రాల చొరవతో మద్రాసు రేడియో కేంద్రంలో లలిత సంగీత గాయకునిగా అవకాశం పొందారు. కొన్ని గీతాలు రచించి, స్వరకల్పన చేసి, స్టేషన్ ద్వారా పాడారు. తర్వాత కాలంలో భువన విజయం పేరుతో వాటిని గ్రంథస్థం గావించారు. సినిమాలలో చిన్నచిన్న వేషాలు వేసారు. "స్వర్గసీమ" చిత్రంలో తొలిసారి నాగయ్య, బి.ఎన్.రెడ్డిలు అవకాశం ఇవ్వగా, భానుమతితో పాడిన పాటకు 118 రూపాయల పారితోషికం పొందారు. భానుమతి రామకృష్ణలు తీసిన రత్నమాల చిత్ర సహాయ సంగీత దర్శకత్వ అవకాశం పొంది, తర్వాత బాలరాజు, మనదేశం లకు సంగీత దర్శకులైనారు. 1951లో విడుదలైన "పాతాళ భైరవి" ఘన విజయం ఘంటసాలకు ఎనలేని పేరు తెచ్చి పెట్టింది. మల్లీశ్వరి తర్వాత 1953లో దేవదాసు, 55లో అనార్కలి, 57లో మాయాబజార్ లాంటి హిట్ సినిమాలు ఘంటసాలను సాటిలేని మేటి గాయకునిగా నిలబెట్టాయి. 1970 వరకూ హీరో లకు, విలన్లకు, కమేడియర్లకు పాడిన ప్రతి పాటా మాస్టరుదే కావడంతో ఆయన సినీ సంగీత సామ్రాజ్యానికి మకుటం లేని మహారాజయ్యారు. 1970లో పద్మశ్రీ పురస్కారం గ్రహించారు. 71లో ఐరోపా, ఆమెరికాలలో ప్రదర్శనలు నిర్వహించారు. ఆరోగ్యం క్రమేపీ క్షీణించి చివరకు 1974 ఫిబ్రవరి 11న యావదాంధ్ర సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచి, స్వర్గస్తులైనారు. కరుణశ్రీ, జాషువా, మల్లాది రామకృష్ణశాస్త్రి వంటి వారి ప్రశంసలకు పాత్రులై, వారి రచనలను వీధి పాటలుగా, నూతన ఒరవడితో శైలితో పద్యాలుగా, సామాన్య జన బాహుళ్యానికి అందుబాటులోకి తెచ్చిన ఘనత మాస్టారుదే. సాంప్రదాయ సంగీతానికి భంగం వాటిల్ల నీయకుండా, సామాన్య సంగీత ప్రియులకు సైతం హృదయ రంజకంగా పాడిన "శేషశైలావాసా", "ఏడు కొండ స్వామి", రహస్యం, లవకుశ, నర్తనశాల, ఒకటేమిటి పాడిన పాటలెన్నో పండిత పామర ప్రశంసాపాత్రాలైనాయి. జన్మతః లభ్యమైన సుమధుర గంభీర గాత్రంతో గానం చేసిన "భగవద్గీత అజరామర సుస్వరాన్ని కలిగిన ఘంటసాలను అనునిత్యం స్మరణీయునిగా చేస్తూనే ఉంది.

### కాంగ్రెస్ నేతలపై రూ. 500 కోట్లకు

## పరువునష్టం దావా వేసిన అసోం సీఎం

అసోం అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ అధికార, ప్రతిపక్ష నేతల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. ఈ క్రమంలో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, ఆయన కుటుంబ సభ్యులు 1,200 ఎకరాల భూములు ఆక్రమించారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దీంతో, కాంగ్రెస్ నేతలు జితేంద్ర సింగ్, భూపేంద్ర సింగ్ బఘేల్, గౌరవ్ గొగోయ్ లపై హిమంత రూ. 500 కోట్లకు పరువునష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించేలా మాట్లాడిన కాంగ్రెస్ నేతలు జితేంద్ర సింగ్, భూపేంద్ర సింగ్ బఘేల్, గౌరవ్ గొగోయ్ లపై పరువునష్టం దావా వేశానని హిమంత తెలిపారు. మీడియా సమావేశం ఏర్పాటు చేసి తనపై దురుద్దేశపూర్వకంగా, పరువుకు భంగం కలిగించేలా తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. వారి నుంచి రూ. 500 కోట్ల నష్ట పరిహారం కోరుతూ పరువునష్టం దావా వేశానని తెలిపారు.

# ఏపీకి మరో వందేభారత్...
# కేంద్రాన్ని కోరిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే సరకు రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. తాడిపత్రి నుంచి ముంబై జేఎన్‌పీటీ పోర్టుకు అరటిపండ్ల ఎగుమతికి వీలుగా, 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లను కేటాయించాలని కోరారు. అలాగే ఉత్తర-దక్షిణ భారతాలను కలిపే ఇటార్సీ-విజయవాడ ప్రత్యేక సరకు రవాణా కారిడార్‌కు, ఏపీలోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్‌పూర్-చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటుకు సహకరించాలని ప్రతిపాదించారు. రాయలసీమ సహా గిరిజన ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీని పెంచేందుకు కొత్త రైల్వే మార్గాల ప్రతిపాదనలను ఆమోదించాలని కోరారు. హైదరాబాద్-శ్రీశైలం-మార్కాపురం మధ్య కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయడం ద్వారా శ్రీశైలం మహాక్షేత్రానికి భక్తులు సులభంగా చేరుకునే అవకాశం కలుగుతుందని వివరించారు. విజయవాడ, విశాఖ, తిరుపతి, అమరావతిలలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ-బెంగళూరు మధ్య తిరుపతి మీదుగా వందేభారత్ సర్వీసును నడపాలని చంద్రబాబు కోరారు. విశాఖ-విజయవాడ మధ్య హైస్పీడ్, విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి-చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కుప్పంలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ ఇవ్వడంతో పాటు, అక్కడ రైలు బోగీల నిర్వహణ టెర్మినల్ ఏర్పాటు చేయాలని కూడా రైల్వే మంత్రిని కోరారు. సీఎం వినతులపై మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

**ఢిల్లీలో చంద్రబాబు ఫుల్ బిజీ!**

సీఎం చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కోరుతూ ఆయన తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, ఉక్కు శాఖా మంత్రి హెచ్‌డీ కుమారస్వామితో వేర్వేరుగా భేటీ అయ్యారు. మనోహర్ లాల్ ఖట్టర్‌తో సమావేశమైన చంద్రబాబు, రాష్ట్రంలో అమలు చేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల పురోగతిని ఆయనకు వివరించారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, వ్యర్థాల నిర్వహణకు (వేస్ట్ మేనేజ్‌మెంట్) ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రాన్ని 'జీరో ల్యాండ్ ఫిల్ స్టేట్'గా మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఖట్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0 కింద రూ. 276 కోట్ల అంచనా వ్యయంతో ఈ కార్యక్రమానికి కార్యాచరణ రూపొందించామని,

ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ. 105 కోట్లను వెంటనే మంజూరు చేయాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఉక్కు శాఖా మంత్రి హెచ్‌డీ కుమారస్వామితోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, వైజాగ్ స్టీల్ ప్లాంట్ (ఆర్ఐఎన్ఎల్) తిరిగి లాభాల బాట పట్టడంపై కేంద్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం అందించిన ఆర్థిక చేయూత, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మద్దతు, అలాగే స్టీల్ ప్లాంట్ కార్మికులు, ఉద్యోగుల అవిరళ కృషితోనే ఇది సాధ్యమైందని కుమారస్వామికి వివరించారు. ప్రస్తుతం వైజాగ్ స్టీల్ ప్లాంట్ లాభాలు సాధించడమే కాకుండా, పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తోందని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఆర్ఐఎన్ఎల్ విషయంలో భవిష్యత్తులో కూడా కేంద్ర ప్రభుత్వం ఇదే రకమైన తోడ్పాటును, సహకారాన్ని కొనసాగించాలని కోరారు. ఈ భేటీల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, సహకారాన్ని సాధించేందుకు చంద్రబాబు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

## లిబియా తీరంలో వలసదారుల పడవ మునక.. 53 మంది మృతి

లిబియా తీరంలో మరో ఘోర ప్రమాదం జరిగింది. వలసదారులు, శరణార్థులతో వెళుతున్న ఒక రబ్బరు బోటు మధ్యధరా సముద్రంలో మునిగిపోవడంతో 53 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఓఎం) అధికారికంగా ధృవీకరించింది. లిబియాలోని అల్-జావియా నుంచి గురువారం రాత్రి 55 మందితో ఈ బోటు బయలుదేరింది. ప్రయాణం మొదలైన ఆరు గంటల తర్వాత, జువారా తీరానికి సమీపంలో బోటులోకి నీరు చేరి మునిగిపోయింది. ఈ దుర్ఘటనలో నైజీరియాకు చెందిన ఇద్దరు మహిళలు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. వారిలో ఒకరు తన భర్తను కోల్పోగా, మరొకరు తన ఇద్దరు పిల్లలను కోల్పోయినట్లు కన్నీటిపర్యంతమయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. ఈ ఘటన గత గురువారం జరిగినా, ఐఓఎం సోమవారం దీన్ని వెలుగులోకి తెచ్చింది. 2026లో ఇప్పటివరకు మధ్యధరా సముద్రం దాటే ప్రయత్నంలో దాదాపు 500 మంది మరణించడం లేదా గల్లంతవడం జరిగిందని ఐఓఎం తెలిపింది. ముఖ్యంగా శీతాకాలంలో స్మగ్లర్లు నడిపే పడవలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని, చాలా సంఘటనలు నమోదు కావడం లేదని పేర్కొంది. 2011లో గడాఫీ మరణం తర్వాత లిబియాలో అస్థిరత పెరిగింది. ఆఫ్రికా దేశాల నుంచి యూరప్‌కు వెళ్లే వలసదారులకు ఇది ప్రధాన మార్గంగా మారింది. హింస, దోపిడీ, బలవంతపు చాకిరీ వంటి భయానక పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకే ప్రజలు ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలకు సిద్ధపడుతున్నారు. ఈ నేపథ్యంలో, మానవ అక్రమ రవాణా నెట్‌వర్క్‌లను అరికట్టడంతో పాటు, వలసలకు చట్టబద్ధమైన, సురక్షితమైన మార్గాలను ఏర్పాటు చేయాలని ఐఓఎం అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చింది.

## వాటర్ మార్క్ తప్పనిసరిగా వేయాలి...

కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా రూపొందించే కంటెంట్‌ను గుర్తించడానికి, నియంత్రించడానికి వ్యవస్థలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు ఆదేశాలు జారీ చేసింది. చట్టవిరుద్ధమైన, అసభ్యకరమైన, తప్పుదారి పట్టించే విషయాలను నిరోధించడానికి ఆటోమేటెడ్ సాధనాలను అందుబాటులోకి తేవాలని సూచించింది.

కృత్రిమ మేధస్సుతో రూపొందించిన కంటెంట్ కొత్త సవాళ్లు విసురుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌కు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా లేబుల్ వేయాలని ఆదేశించింది. కంటెంట్‌ను అందరు సులువుగా గుర్తించేలా ఆ లేబుల్ ఉండాలని స్పష్టం చేసింది. ఒకసారి దీనిని అప్లై చేశాక లేబుల్‌ను గానీ మెటా డేటాను గానీ తొలగించడానికి లేదా కనబడకుండా చేయడానికి వీలులేకుండా ఉండాలని పేర్కొంది. ఏఐ కంటెంట్‌ను దుర్వినియోగం చేస్తే పడే పెనాల్టీలు, శిక్షల గురించి వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి యూజర్‌కు సందేశాలు పంపించాలని ఆదేశాల్లో పేర్కొంది. ఏఐ జనరేటెడ్ లేదా డీప్ ఫేక్ కంటెంటును తొలగించాలని ప్రభుత్వం లేదా కోర్టులు ఆదేశించినప్పుడు దానిని మూడు గంటల్లోనే తొలగించాలని స్పష్టం చేసింది.

## తిరుమల కల్తీ లడ్డూ కేసులో కీలక మలుపు..
## రూ. 234 కోట్ల హవాలా.. రంగంలోకి దిగిన ఈడీ

తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి అంశం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా కలకలం రేపుతోంది. లడ్డూ వ్యవహారంలో జరిగిన పలు అవకతవకలను సీబీఐ సిట్ తన నివేదికలో వెల్లడించింది. నెయ్యి వాసన వచ్చేందుకు పలు రసాయనాలతో నెయ్యిని తయారు చేశారని సిట్ తెలిపింది. ఆర్థిక అవకతవకలు, అవినీతి ఇందులో ఉన్నాయని వెల్లడించింది. టెండర్ల మంజూరు, నెయ్యి సరఫరా, ల్యాబ్ పరీక్షల నివేదిక విషయంలో అవినీతి చోటు చేసుకుందని సిట్ గుర్తించింది.

సిట్ నివేదిక ప్రకారం కొన్ని కాంట్రాక్టుల ద్వారా వచ్చిన లాభాలను హవాలా మార్గంలో పలు నగరాలకు మళ్లించారు. ఢిల్లీ, చెన్నై, విజయవాడ, హైదరాబాద్ వంటి నగరాల్లో హవాలా నెట్ వర్క్ ల ద్వారా డబ్బు తరలింపులు జరిగాయి. సుమారు రూ. 234.5 కోట్లకు

పైగా డబ్బు హవాలా మార్గంలో తరలించారు. ఈ నేపథ్యంలో, ఈ వ్యవహారంలోకి ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగ ప్రవేశం చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ అధికారికంగా విచారణ ప్రారంభించింది. ఈడీ దర్యాప్తులో అసలైన నిజాలు, సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## వరల్డ్ బ్యాంక్ ర్యాంకింగ్స్ లో భారత్ పైపైకి!

వ్యాపార సౌలభ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)లో గత ఐదేళ్లలో భారత్ ఏకంగా 79 ర్యాంకులు మెరుగుపరుచుకుంది. ఈ విషయాన్ని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద మంగళవారం లోక్‌సభలో ఒక లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. వరల్డ్ బ్యాంక్ గ్రూప్ గతంలో ప్రచురించిన ర్యాంకింగ్స్‌లో ఈ పురోగతి నమోదైందని ఆయన తెలిపారు. వరల్డ్ బ్యాంక్ 2020లో 'డూయింగ్ బిజినెస్ రిపోర్ట్' (ణదీ=)ను నిలిపివేసిందని, దాని స్థానంలో 2024లో 'బీ-రెడీ' పేరుతో కొత్త అసెస్‌మెంట్‌ను ప్రారంభించిందని మంత్రి తెలిపారు. 180 దేశాల్లో వ్యాపార జీవితచక్రంలోని 10 అంశాల ప్రాతిపదికన ఈ అంచనా ఉంటుందని చెప్పారు. 2026లో విడుదల కానున్న మూడో బీ-రెడీ నివేదికలో భారత్‌ను కూడా చేర్చనున్నట్టు ఆయన వివరించారు. దేశంలో వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరిచి, పెట్టుబడులను ఆకర్షించేందుకు పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (ఖా××) పలు చర్యలు చేపట్టిందని జితిన్ ప్రసాద అన్నారు. ఇందులో భాగంగా 2014లో 'వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక' (దీ=్రూ)ను ప్రారంభించినట్లు తెలిపారు. సింగిల్ విండో వ్యవస్థలు, భవన నిర్మాణ అనుమతుల సరళీకరణ, డిజిటల్ సేవలు వంటివి ఇందులో భాగమని పేర్కొన్నారు. ఈ ప్రణాళిక కింద ఇప్పటివరకు ఏడుసార్లు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరును అంచనా వేసినట్లు మంత్రి వివరించారు. దీని ద్వారా రాష్ట్రాల స్థాయిలో 9,700కు పైగా సంస్కరణలు అమలయ్యాయని తెలిపారు. అంతేకాకుండా, 2020లో ప్రారంభించిన 'నిబంధనల భారం తగ్గింపు' (=.జ.దీ) కార్యక్రమం కింద వ్యాపారాలు, పౌరులపై భారం మోపుతున్న 47,000కు పైగా నిబంధనలను గత ఐదేళ్లలో తగ్గించినట్లు మంత్రి స్పష్టం చేశారు.

## విశాఖ వాసులకు గుడ్ న్యూస్.. మెట్రో రైలు ప్రాజెక్టుకు పచ్చజెండా

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి భారీ శుభవార్త అందింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబుకు ఈ మేరకు ఈ సానుకూల స్పందన లభించడం గమనార్హం. సోమవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్న సీఎం చంద్రబాబు, ఇవాళ పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. ఈ క్రమంలోనే కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో ప్రాజెక్టుకు అనుమతి ఇస్తున్నట్లు ఖట్టర్ స్వయంగా చంద్రబాబుకు తెలిపినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో విశాఖ మెట్రో ఏర్పాటులో కీలక ముందడుగు

పడినట్లయింది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైల్ ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు కూడా పంపింది. తాజాగా చంద్రబాబు పర్యటన నేపథ్యంలో విశాఖ ప్రాజెక్టుకు ఆమోదం లభించడంతో త్వరలోనే పనులు ముందుకు సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజయవాడ మెట్రో ప్రతిపాదనపై కూడా త్వరలో స్పష్టత రావచ్చని అధికారులు భావిస్తున్నారు.

### అవిశ్వాసం తేలేదాకా
## కుర్చీ ఎక్కను..

లోక్‌సభలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. తనపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగి, పరిష్కారం లభించేంత వరకు స్పీకర్ స్థానంలో కూర్చోకూడదని ఓం బిర్లా సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇది తన నైతిక బాధ్యత అని, స్పీకర్ స్థానంపై సందేహాలు వ్యక్తమైనప్పుడు తక్షణం చర్చ జరగాలనే సందేశం ఇవ్వడానికే ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నట్లు లోక్‌సభ సచివాలయ వర్గాలు వెల్లడించాయి. మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ సహా ఇతర విపక్షాలు ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇచ్చాయి. స్పీకర్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని, ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, ఇటీవల 8 మంది ఎంపీలను సస్పెండ్ చేశారని ఆరోపిస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(ఎ) కింద ఈ నోటీసును సమర్పించాయి. దీనిపై సుమారు 120 మంది విపక్ష ఎంపీలు సంతకాలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. తన అభిప్రాయాన్ని మంగళవారం వివిధ పార్టీల నేతలకు, ప్రతిపక్ష నాయకులకు కూడా తెలియజేశారు. ప్రభుత్వం గానీ, ప్రతిపక్షాలు గానీ కోరినా తాను తన నిర్ణయాన్ని మార్చుకోబోనని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ అవిశ్వాస తీర్మానంపై చర్చ బడ్జెట్ సమావేశాల రెండో భాగం తొలి రోజైన మార్చి 9న జరిగే అవకాశం ఉంది. అప్పటివరకు ఓం బిర్లా స్పీకర్ సీటుకు దూరంగా ఉండనున్నారు. పార్లమెంటరీ చరిత్రలో స్పీకర్‌పై పెట్టిన అవిశ్వాసం ఎప్పుడూ నెగ్గనప్పటికీ, తాజా పరిణామంతో బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది.

## చంద్రబాబు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారు

తిరుమల లడ్డూపై సిట్ ఇచ్చిన రిపోర్ట్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. చంద్రబాబు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారని ఎద్దేవా చేశారు. అందుకే కొంత మంది స్వాములను భయపెట్టి చంద్రబాబు లేఖలు రాయిస్తున్నారని ఆరోపించారు. పెద్ద జీయర్ స్వామితో బీఆర్ నాయుడు, ముద్దాడ రవిచంద్ర బలవంతంగా లేఖ రాయించారని అన్నారు. చంద్రబాబు ఆడుతున్న క్షుద్ర రాజకీయ క్రీడలో ఆధ్యాత్మికవేత్తలు కూడా నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాములను భయపెట్టి చంద్రబాబు ఏం సాధించాలనుకుంటున్నారో అర్థం కావడం లేదని అన్నారు. చంద్రబాబు రెడ్ బుక్ పాలన చివరకు పెద్ద జీయర్ స్వామిపైకి కూడా మళ్లిందని భూమన విమర్శించారు. కొంతమంది స్వాములకు భక్తి కంటే పైరవీలే ఎక్కువ అవసరమని అన్నారు. దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలపై ఎల్లో మీడియా దాడి చేస్తోందని మండిపడ్డారు. లడ్డూ అంశంలో రాజకీయ నాయకులకు ఎలాంటి సంబంధం లేదని సిట్ తన నివేదిలో స్పష్టం చేసిందని చెప్పారు. హైందవ సమాజానికి చంద్రబాబు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.


## "హలో ఇండియా"
## అంటూ జగన్ మరో ట్వీట్

- మొదటి పేజి తరువాయి

వైద్య సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించకపోవడంతో గంటల తరబడి పిల్లాపాపలతో భక్తులు నరకయాతన అనుభవించారు" అని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ భక్తులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో, పోలీసులు వారిపై విచక్షణారహితంగా లాఠీలతో దాడి చేయడం అత్యంత బాధాకరమని జగన్ పేర్కొన్నారు. కేవలం ప్రచార విన్యాసాలు, ఘటన జరిగిన తర్వాత రొటీన్ సమీక్షలకే ప్రభుత్వం పరిమితమవుతోందని, జవాబుదారీతనం అన్నదే కనిపించడం లేదని ఆరోపించారు. "2025 జనవరిలో తిరుపతి వైకుంఠ ఏకాదశి టోకెన్ల తొక్కిసలాటలో ఆరుగురు, ఏప్రిల్‌లో సింహాచలంలో గోడ కూలి ఏడుగురు, నవంబర్‌లో కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటలో తొమ్మిది మంది భక్తులు మరణించారు. ఈ ఘటనల తర్వాత కూడా ప్రభుత్వం గుణపాఠం నేర్చుకోలేదు. తిరుమల లడ్డూ వంటి పవిత్రమైన అంశాలను రాజకీయాల్లోకి లాగి కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. ఇప్పుడు ఈ నీచ రాజకీయాలు రాష్ట్రంలోని అన్ని ఆలయాలకూ వ్యాపిస్తున్నాయి" అని జగన్ విమర్శించారు. సనాతన ధర్మం గురించి పదేపదే మాట్లాడే చంద్రబాబు, పవన్ కల్యాణ్.. భక్తులపై లాఠీ దెబ్బలు పడుతుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనకు బాధ్యత వహించి, భక్తులకు క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని జగన్ డిమాండ్ చేశారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి







# శ్రీ వీరేశ్వరస్వామి దేవాలయం

## ఏలూరు జిల్లా, పోలవరం మండలం, పట్టిసం





శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం భారతదేశంలోని శైవక్షేత్రం. ఇది ఏలూరు జిల్లాలోని గోదావరి మధ్యనున్న పట్టిసీమలో చిన్న లంక మాదిరి ప్రదేశంలో శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం ప్రకృతితో సుందరంగా ఉంటుంది. ఇక్కడ మహాశివరాత్రికి బ్రహ్మాండమైన ఉత్సవాలు ఐదు రోజుల పాటు జరుగుతాయి. ఈ తీర్థం లేదా తిరునాళ్ళకు లక్షలాదిగా భక్తులు తరలి వస్తుంటారు. ఇక్కడ వెలసిన వీరభద్రస్వామి ఆలయం, భావనారాయణ స్వామి ఆలయాలు అత్యంత చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగి, ముఖ్యంగా శివరాత్రి సమయంలో వేలాది మంది భక్తులతో తీర్థం(తిరునాళ్ళ) జరుగుతుంది. ఇది పంచకాశీ క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఇది దేవకూట పర్వతం అనే చిన్న కొండపై ఉంది. స్వయంభూ శివలింగం ఇక్కడ కొలువై ఉంది. ఈ లింగంపై శివుని చేతి గుర్తులు కనిపిస్తాయని చెబుతారు. శివరాత్రి, కార్తీక మాసంలో విశేష పూజలు జరుగుతాయి. జాతర సమయంలో భక్తులు గోదావరిలో స్నానమాచరించి, వీరభద్రస్వామిని దర్శించుకుంటారు. చారిత్రక నేపథ్యంలో ఈ ఆలయ నిర్మాణం 12వ శతాబ్దంలో రెడ్డి రాజుల కాలంలో జరిగిందని చారిత్రక ఆధారాలు ఉన్నాయి. పూర్వం దక్ష ప్రజాపతి తాను చేస్తోన్న యజ్ఞానికి తన అల్లుడైన శివుడిని ఆహ్వానించకుండా అవమాన పరుస్తాడు. ఆ విషయమై తండ్రిని నిలదీసిన పార్వతీదేవి, తిరిగి శివుడి దగ్గరికి వెళ్లలేక అగ్నికి తన శరీరాన్ని ఆహుతి చేస్తుంది. దాంతో ఉగ్రుడైన రుద్రుడు వీరభద్రుడిని సృష్టించి, దక్షుడి తల నరకమని ఆజ్ఞాపిస్తాడు. శివుడి ఆదేశం మేరకు దక్షుడి యజ్ఞ వాటికపై వీరభద్రుడు విరుచుకుపడతాడు. తన ఆయుధమైన 'పట్టసం' (పొడవైన వంకీ కత్తి) తో దక్షుడి తల నరికి దానిని గోదావరిలో కడిగాడు. ఈ కారణంగానే ఈ ప్రాంతాన్ని పట్టసమని, పట్టిసీమని, పట్టసాచల క్షేత్రమని పిలుస్తుంటారు. శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కొలువుదీరిన ఈ దివ్య క్షేత్రానికి, శ్రీ భూ నీలా సమేత భావనారాయణస్వామి క్షేత్ర పాలకుడు. కనకదుర్గ అమ్మవారు, శ్రీ మహిషాసుర మర్ధిని అమ్మవారు ఇక్కడ గ్రామదేవతలుగా దర్శనమిస్తారు. ఇక అనిస్త్రీ, పునిస్త్రీ అనే దేవతలు సంతానాన్ని ప్రసాదించే దేవతలుగా ఇక్కడ పూజలందుకుంటూ వుంటారు. దక్షుడి తల నరికిన వీరభద్రుడు ఆవేశం చల్లారక 'దేవకూట పర్వతం' పై ప్రళయతాండవం చేయసాగాడు. ఆ సమయంలో ఆయన త్రిశూలం నేలకి గుచ్చుకోవడంతో, ఆ గుండం నుంచి 'భద్రకాళి' ఆవిర్భవించింది. దక్షుడి తల నరకడానికి ముందే వీరభద్రుడిని నిలువరించడానికి భావనారాయణ స్వామి చక్రాయుధాన్ని ప్రయోగించాడు. అయితే ఆయన ఆ చక్రాన్ని నోట కరుచుకుని నమిలి మింగేశాడు. దాంతో ఈ స్వామిని శ్రీ భావనారాయణుడు సహస్ర కమలాలతో పూజించి శాంతింపజేయడానికి ప్రయత్నించాడు. అయితే ప్రతిసారి ఒక కమలం తక్కువ అవుతూ ఉండటంతో, తన వామ నేత్రాన్ని ఒక కమలంగా భావించి సమర్పించాడట. ఈ సందర్భంలోనే భావనారాయణుడికి వీరభద్రుడు తిరిగి చక్రాయుధాన్ని ఇచ్చినట్టు స్థలపురాణం చెబుతోంది. వీరభద్ర భద్రలాళీస్వరూప భీకరరౌద్ర నాట్యాన్ని ఆపడానికి దేవతలకోరిక మీద అక్కడకు వచ్చిన అగస్త్యమహర్షి వీరభద్రుడిని వెనుక నుండి గట్టిగా పట్టుకున్నాడు. అప్పుడు వీరభద్రుడి ఆవేశం చల్లారి లింగరూపంలో దేవకూట పర్వతం మీద భద్రకాళీమాతతో వెలిసాడు. ఇక్కడ వెలసిన వీరభద్రుడిని వీరేశ్వరుడిగా ఆరాధించి భద్రకాళితో ఆ స్వామి వివాహం జరిపించాడు అగస్త్యుడు. అలాగే శ్రీ భూ నీలా సమేత భావనారాయణ స్వామికి కూడా వివాహం జరిపించాడు. ఈ సమయంలోనే అగస్త్యుడు శ్రీ వీరేశ్వరస్వామిని భక్తితో ఆలింగనం చేసుకున్నాడు. శివలింగంపై ఇప్పటికీ అగస్త్యుడి చేతిగుర్తులు కనిపిస్తుంటాయని అంటారు. శ్రీరాముడి అనుగ్రహం కోసం జాంబవంతుడు ఈ పర్వతంపైనే తపస్సు చేశాడని ప్రతీతి. పరశురాముడు కూడా వీరేశ్వరుడిని దర్శించుకునే మోక్షాన్ని పొందాడని తెలుస్తోంది.

గంటా ప్రసాద్, రిపోర్టర్.

## మహాశివరాత్రి అన్నదానాల టెంట్లకు అనుమతి తప్పనిసరి




కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 10:** మహాశివరాత్రి పర్వదినం రోజున ప్రధాన, ఇతర రహదారులపై అన్నదాన కార్యక్రమాల కోసం దాతలు ఏర్పాటు చేసే టెంట్లకు ముందస్తుగా పోలీస్ శాఖ నుండి అనుమతి తప్పనిసరి అని కమిషనర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. అన్నసంతర్పణ కేంద్రాలను మ్యాప్‌లో సూచించిన ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయాలని.. భోజనం కోసం ఉపయోగించిన ప్లేట్లు, గ్లాసులు, ఇతర వ్యర్థాలను కచ్చితంగా డస్ట్ బిన్ లలోనే వేయవలసిందిగా పేర్కొన్నారు. తిన్న ప్లేట్లు రోడ్ల ప్రక్కన, సైడ్ కాల్వలలో పడవేయకుండా.. ఆ ప్రాంతంలో పారిశుద్ధ్యాన్ని కాపాడిన వారవుతామని చెప్పారు. మ్యాప్‌లో సూచించిన మార్గాలు (మార్గదర్శక పాయింట్లు), నో వెహికల్ జోన్లు, నో పార్కింగ్ జోన్లు వంటి అన్ని నియమాలను భక్తులు కచ్చితంగా పాటించాలన్నారు. నగర పరిశుభ్రత కోసం ప్రభుత్వంతో సహకరించి.. క్లీన్ నగరం నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఉపాధిహామీలో అధికారులు చేతివాటం పై చర్యలేవి..



**సీతానగరం, పెన్ పవర్, ఫిబ్రవరి 10:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో కూడా అవినీతి పెరిగిపోతోంది. తమకు అనుకూలమైన కూలీలకు, స్థానిక నాయకులు కనుసన్నల్లో అనుకూలమైన వారికి మస్టర్లో హాజరు పొందుపరుస్తూ ప్రతినెలా వేల రూపాయలు చేతివాటం జరుగుతున్నట్లు బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లోని క్షేత్రస్థాయి ఉద్యోగి( ఫీల్డ్ అసిస్టెంట్) మొదలుకొని మండల స్థాయి అధికారులు ( టెక్నికల్ అసిస్టెంట్) ల నిర్వాకంతోనే అవినీతి జరుగుతోంది. వివరాల్లోకెళితే సీతానగరం మండలంలోని పలు గ్రామాల్లో సంబంధిత గ్రామాల్లో మండల అధికారి సంబంధిత గ్రామస్థాయి ఫీల్డ్ అసిస్టెంట్ల సహకారంతో, గ్రామస్థాయి అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో గ్రామాల్లో పనులు జరగకపోయినా.. జరిగినట్టు, చేసిన పాత పనులకి కొత్త బిల్లులు పెడుతూ అక్రమాలకు పాల్పడుతున్నారు. మరికొన్ని చోట్ల అధికార పార్టీ నాయకుల పెత్తనంతో జెసిబి యంత్రాలు పనులు చేయిస్తూ, నిధులు కూలీల పేరట బిల్లులు పెడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గ్రామాల్లో ఈ పథకంలో అక్రమాలు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. మరి కొన్ని గ్రామాల్లో కరువు పనులు కూలీలకు చూపాలంటే 200 రూపాయలు, కరువు పనుల జాబితాలో జాబ్ కార్డు లో పేరు రావాలన్న 300 నుండి 500 రూపాయల వరకు క్షేత్రస్థాయి సిబ్బంది అయినా ఫీల్డ్ అసిస్టెంట్లకు మామూలు ఇవ్వక తప్పదంటున్నారు. ఏదేమైనా ఏ ప్రభుత్వం వచ్చినా, అధికారులు ఉపాధి హామీ సిబ్బంది సైతం గ్రామస్థాయి నాయకులు మొదలుకొని మండల స్థాయి నాయకుల వరకు అవినీతికి పాల్పడుతున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన గోకులం షెడ్లు, లాంటి పథకాల్లో కూడా , అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయనడంలో సందేహం లేదు. గ్రామీణ ఉపాధి హామీ కూలీలను అడ్డం పెట్టుకొని, కూలీలను అనుకూలంగా ఏర్పాటు చేసుకొని, కూలీల పేరిట బిల్లులు మంజూరు చేసి, కూలీల నుండి సొమ్ము లాగేకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి, నిజాలు నిగ్గున తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హార్టికల్చర్ రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్త ఫీల్డ్ అసిస్టెంట్ నుండి 20 వేల రూపాయలు డిమాండ్ చేసినట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కార్మిక సమ్మెను జయప్రదం చేయాలి ఫిబ్రవరి 12న గిరిజన సంఘం పిలుపు

**చింతూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 11:**కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్లను అమలులోకి తెస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్న చర్యలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెకు ఆదివాసీ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని గిరిజన సంఘం జిల్లా నాయకుడు సీసం సురేష్ అన్నారు. మంగళవారం చింతూరు కేంద్రంలో నిర్వహించిన గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశ సంపదను కార్పొరేట్ అధినేతలకు దోచిపెట్టడమే లక్ష్యంగా పనిచేస్తోందని విమర్శించారు. కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాపాడే కార్మిక చట్టాలను రద్దు చేసి, పారిశ్రామికవేత్తలకు లాభం చేకూర్చేలా లేబర్ కోడ్లను రుద్దాలని చూస్తోందని ఆరోపించారు. అలాగే రైతులు తమ పంటకు గిట్టుబాటు ధర కోసం ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందని అన్నారు. విద్యుత్ సంస్కరణల పేరుతో ఒప్పందాలు చేసుకుని రైతులు, సబ్సిడీ విద్యుత్ పొందుతున్న సామాన్య ప్రజలపై భారాలు మోపే విధానాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు కనీసం ఒక పూట భోజనం అందిస్తున్న ఉపాధి హామీ పథకానికి రాష్ట్రాలపై 40 శాతం నిధుల భారం మోపడం ద్వారా చట్టాన్ని నీరుగార్చుతున్నారని విమర్శించారు. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం, నిరుద్యోగం మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఉపాధి హామీ నూతన చట్టాన్ని నిలిపివేసి,



మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని విధివిధానాలను కొనసాగించాలని కోరారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న చట్టాలను తూట్లు పొడుస్తూ సహజ వనరులు, కొండలు, గుట్టలను మైనింగ్ పేరుతో కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ లాభాలు పొందుతున్నారని కేంద్ర, రాష్ట్ర కూటమి ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా జరిగే మహా ప్రదర్శనల్లో గిరిజన ప్రజానీకం, రైతాంగం, ఉపాధి హామీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఫిబ్రవరి 12 సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాండు నాగార్జున, పొడియం జానీ, కారం మనోజ్, ముర్రం పిడగయ్య, కుంజ శ్రీను, వన రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి అరాచకాలను ప్రజల కు వివరించండి:ఎమ్మెల్యే బొలిశెట్టి.





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 10.**వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న అరాచకాలను, రౌడీయిజాన్ని ప్రజలకు వివరించాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలను కోరారు. తాడేపల్లిగూడెం మండలం, పడాల గ్రామంలో రక్షిత మంచినీటి పథకానికి మంగళవారం ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకం కింద గతంలో వచ్చిన నిధులను అప్పటి వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తో వెనక్కు వెళ్లిపోయాయని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వం తో సంప్రదించి రూ.47.70 లక్షల నిధులను తిరిగి మంజూరు చేయించటంతో ఈ రక్షిత మంచినీటి పథకాన్ని పూర్తి చేశామని తెలిపారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం చిత్తశుద్ధితో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు బురదజల్లే కార్యక్రమం చేపట్టారని విమర్శించారు. ముఖ్యమంత్రిని దుర్భాషలాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబును సమర్థించడం వైసిపి అరాచక వైఖరిని తెలియజేస్తుందన్నారు. వైసిపి తప్పుడు ప్రచారాన్ని ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వ హయాంలో రైతు పండించిన ధాన్యం అమ్ముకునే అవకాశం లేక అష్ట కష్టాలు పడ్డారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం రైతు పండించిన ధాన్యానికి కొనుగోలు చేసిన 24 గంటల్లోపు చెల్లించే విధంగా చర్యలు చేపట్టిందన్నారు. ఆక్వా రైతులకు అండగా నిలిచిందన్నారు తాము చేసే అరాచకాలను సమర్ధించు కోవటమే కాకుండా, కులమతాలను రెచ్చగొట్టే విధంగా వైసిపి ప్రవర్తించడం దారుణమని విమర్శించారు. రాబందుల రాజ్యం మళ్లీ రాకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని కోరారు. ప్రజలంతా ఎంతో పవిత్రంగా భావించే తిరుపతి ప్రసాదాన్ని కల్తీ చేసి తిరిగి దబాయించడం ప్రజలు గమనించారన్నారు. శాసనసభకు వచ్చి ప్రజా సమస్యలు చర్చించలేని అసమర్థులైన వైసీపీ ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులను విమర్శించే అర్హత లేదన్నారు. పోలవరం, అమరావతి తదితర బృహత్తర నిర్మాణాలను కూటమి ప్రభుత్వం త్వరలోనే పూర్తి చేస్తుందన్నారు. రాష్ట్రంలో పూర్తిగా ధ్వంస మయిన రోడ్లను తిరిగి నిర్మిస్తున్నా మన్నారు.పవన్ కళ్యాణ్ పంచాయితీ రాజ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి 13,300 గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజలకు వివరించాలని ఆయన కూటమి శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చాపల మంగ బాయ్, అడపా ప్రసాద్, కట్టు బోయిన వెంకటలక్ష్మి, పాలూరి వెంకటేశ్వరరావు, పైపోయిన వెంకట రామయ్య, రామ లక్ష్మణ్, వాడపల్లి సుబ్బరాజు, మార్కెట్ యార్డ్ బోర్డ్ నెంబర్స్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇస్లామియా ధార్మిక మహాసభల ఆహ్వానం పలికిన




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి10:**శాంతి, సోదరభావం మరియు ఆధ్యాత్మిక ఉన్నతే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఇస్లామియా ధార్మిక మహాసభలను ప్రజలు విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. మంగళవారం తాడేపల్లిగూడెం

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇస్లామియా ధార్మిక మహాసభలు తాడేపల్లిగూడెం ఎన్.కె గ్రౌండ్ లో నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ రిలీజ్ చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభలకు హాజరయ్యే భక్తులకు, అతిథులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరిగేలా చూడాలని ఆయన అన్నారు.సర్వమత సౌభాతృత్వంతో అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరారు.

ధార్మిక చింతన మనిషిని సరైన మార్గంలో నడిపిస్తుంది. ఇటువంటి మహాసభలు సమాజంలో శాంతిని, సామరస్యాన్ని పెంపొందించడానికి ఎంతో దోహదపడతాయనీ అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బాజీ,కాజా రహంతుల్లా, షేక్ షంషుద్దీన్, అంబటి వాసు, కూటమి నాయకులు పాల్గొన్నారు

# 1600లీ. బెల్లం ఊట, 7 లీటర్ల నాటు సారా ధ్వంసం



**సీతానగరం, పెన్ పవర్, ఫిబ్రవరి 10:** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు డీఎస్పీ వై .శ్రీకాంత్ కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ వి వి ఎస్ మూర్తి యొక్క పర్యవేక్షణలో సీతానగరం మండలంలోని మిర్తిపాడు గ్రామ శివారులో తొర్రగెడ్డ కాలువ ఒడ్డున అక్రమంగా సారా తయారు చేస్తున్నట్లు ఎస్సై డి రామ్ కుమార్ కు సమాచారం అందడంతో మంగళవారం నాడు తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1600 లీటర్ల బెల్లపు ఊటను 7 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేశారు. సారా తయారీకి వాడే సామాగ్రిని కూడా ధ్వంసం చేసి సదరు బట్టి పైనప్లాస్టిక్ డ్రమ్ములను సీజ్ చేసి కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై డి. రామ్ కూమార్ మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు తావులేదనిఎవరైనా అటువంటి కార్యకలాపాలకు నాటు సారా తయారీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవుఅని ఎస్సై అన్నారు.

# మంచినీటి సమస్యకు సాపిడి సంస్థ స్పందన

* మూడు గ్రామాలకు నీటి బోర్లు



**చింతూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 11:**వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులకు సాపిడి సంస్థ ఆదరణగా నిలిచింది. రామన్నపాలెం పంచాయతీ రామన్నపాలెం గ్రామం, కోడేరు పంచాయతీ మల్లీతోట గ్రామం, చిదుమూరు పంచాయతీ కన్నాపురం గ్రామాల ప్రజలు సరైన మంచినీటి బోర్లు లేక ఇబ్బందులు పడుతున్నామని సాపిడి సంస్థను సంప్రదించారు. గ్రామస్తుల విజ్ఞప్తికి స్పందించిన సాపిడి సంస్థ, జులూ సంస్థ ఆర్థిక సహకారంతో మూడు గ్రామాలకు ఒక్కొక్కటి చొప్పున మొత్తం మూడు మంచినీటి బోర్లను ఏర్పాటు చేసింది. దీంతో గ్రామస్తుల దాహార్తిని తీర్చినట్లయ్యిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. మంచినీటి సమస్యను పరిష్కరించి తమకు అండగా నిలిచిన జులూ, సాపిడి సంస్థ ప్రతినిధులకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సచివాలయాల పనితీరు మెరుగు పడాలి

డిప్యూటీ ఎంపీడీవో గోపన్న దొర






**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 10:**మండల పరిధిలోని స్వర్ణ పిడత మామిడి, స్వర్ణ నెల్లిపూడి గ్రామ సచివాలయాలను మంగళవారం గంగవరం డిప్యూటీ ఎంపీడీవో గోపన్న దొర సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయాల్లో అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు.ప్రజలకు అందిస్తున్న సేవలు వేగవంతంగా, పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా ఐ వి ఆర్ ఎస్ కాల్స్‌పై ప్రజలకు సరైన అవగాహన కల్పించడంతో పాటు, ఆధార్ సేవలు,పి4 మరియు యు ఎస్ ఎఫ్ సర్వే కార్యక్రమాల ప్రగతిని మరింత పెంచాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం లేకుండా లక్ష్యాల సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు.అనంతరం పిడతమామిడి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఆయన అక్కడి స్టాక్‌ను పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహార సరఫరా, నమోదు వివరాలు, రికార్డులను పరిశీలించి, ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలని సిబ్బందికి సూచనలు చేశారు.

ఇంకా మండల పరిధిలో అసంపూర్తిగా ఉన్న సచివాలయాల వివరాలను పై అధికారులకు నివేదించినట్లు తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు సమగ్ర సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆయన వెంట ఆయా సచివాలయాల సిబ్బంది ఉన్నారు.

# కారం గూడెం గిరిజన గ్రామంలో త్రాగునీటి బోరు ఏర్పాటు




**చింతూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 10:**చింతూరు మండలంలోని కారం గూడెం గిరిజన గ్రామంలో త్రాగునీటి తీవ్ర సమస్యను గుర్తించిన జెకెసి ట్రస్ట్ ఆధ్వర్యంలో బోరు ఏర్పాటు చేశారు. గ్రామస్తుల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ మంగళవారం స్వయంగా తన రిగ్గును తీసుకువెళ్లి గ్రామంలో త్రాగునీటి బోరు వేయించారు. దీంతో గ్రామస్తుల నీటి ఇబ్బందులు తీరినట్లయ్యాయి. వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో త్రాగునీటి సమస్యను ముందుగానే పరిష్కరించిన జమాల్ ఖాన్ సేవలను గ్రామస్తులు అభినందిస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పి.సాలమన్ రాజు, గ్రామ పెద్దలు సంకురమ్మ, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెల్లి వెంకటేశ్వరరావు, అనిగి చంద్రయ్య, తుర్రం ముత్తయ్య, ట్రస్ట్ సభ్యులు వినోద్, నటరాజ్ పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,ఫిబ్రవరి 10;** ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మంగళవారం జీలుగుమిల్లిలో పోలవరం నియోజకవర్గం ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులో పాత్ర ముఖ్యమని అన్నారు. జర్నలిస్టు సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగ రవికుమార్, ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ కె జగదీశ్వరి, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు జబీర్, రాష్ట్ర నాయకులు శంకర్రావు, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, మాజీ జెడ్పిటిసి బి రాజబాబు, కూటమి నాయకులు గూడపాటి అరుణ్ కుమార్, సిరి శ్రీనివాస్, బండారు అనిల్, రాయి సుబ్బారావు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



## హెల్మెట్లతోనే భద్రత ద్విచక్ర వాహనదారుల్లో అవగాహన కల్పించిన చేబ్రోలు పోలీసులు



**పెన్ పవర్ ఉంగుటూరు । ఫిబ్రవరి 10:**రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణనష్టం జరగకుండా ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నిడమర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ రజని కుమార్ సూచించారు.

మంగళవారం ఉంగుటూరు జాతీయ రహదారిపై రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా చేబ్రోలు పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ప్రాధాన్యత, ప్రమాదాల సమయంలో తల రక్షణకు హెల్మెట్ ఎంత కీలకమో వాహనదారులకు వివరించారు.

హెల్మెట్లు లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు ఫైన్ విధించకుండా, వారిచేత కొత్త హెల్మెట్లు కొనిపించి వెంటనే వాటిని ధరింపజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భద్రతే ప్రధాన లక్ష్యంగా ఈ చర్య చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో చేబ్రోలు ఎస్సై సూర్య భగవాన్, గణపవరం పోలీస్ సిబ్బంది పాల్గొని వాహనదారులకు పలు సూచనలు, జాగ్రత్తలు వివరించారు. రోడ్డు నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వారు స్పష్టం చేశారు.

## సర్వసభ్య సమావేశంలో రేషన్ పక్కదారి పడుతుందన్న సర్పంచ్





**కూనవరం,పెన్ పవర్,ఫిబ్రవరి 10.**సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ పాయం రంగమ్మ అధ్యక్షతన నిర్వహించారు. సర్వసభ్య సమావేశానికి సిపిఎం పార్టీ ఎంపిటీసీలు,జనసేన పార్టీ వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు హాజరు కాకపోవడంతో కోరం పూర్తి కాక సమావేశం లేటుగా ప్రారంభించారు. ఈ సమావేశంలో అభిచర్ల సర్పంచ్ కారం రాణి మాట్లాడుతూ రేషన్ బియ్యం లేటుగా ఇస్తున్నారని, వచ్చిన స్టాక్ ను కొంత సీతారాంపురం వద్ద దించుతున్నారని రేషన్ పక్కదారి పడుతుందని సమావేశంలో తెలిపారు.అభిచర్ల పంచాయతీ టేకులొది గ్రామం నందు నివసిస్తున్న 40 కుటుంబాలకు ఉమ్మడిగా భూమి పట్టాలు ఇవ్వడంతో కొండారెడ్డి కుటుంబాలు భూమిని సాగు చేయడం లేదని ఉమ్మడిగా కాకుండా ఎవరి పట్టాలు వారికి ఇస్తేనే మేము సాగు చేసుకుంటామని కొండరెడ్లు అంటున్నారని సర్పంచ్ తెలిపారు. శబరి కొత్తగూడెం గ్రామంలో 43 ఎకరాలు సాగులో ఉన్న అసైన్మెంట్ లో ఉండడం,సర్వే చేయకపోవడంతో పోలవరం ప్రాజెక్టుకు వలన ముంపుకు గురవుతుందని ఎన్నిసార్లు అధికారులు కలిసిన పని చేయడం లేదని మేము కూడా నీళ్లలోనే మునిగిపోవాలా అని శబరి కొత్తగూడెం సర్పంచ్ అన్నారు. జగ్గవరం సర్పంచ్ కారం పార్వతి మాట్లాడుతూ జగ్గవరం రేషన్ షాప్ నందు పంచదార ఇవ్వడం లేదని, 60 సంవత్సరాలు నిండిన వారికి తంబు పడకపోవడంతో బియ్యం ఇవ్వడం లేదని అన్నారు.ఈ సందర్భంగా ఆర్ ఐ చెల్లాయమ్మ మాట్లాడుతూ నా పరిధిలో ఉన్నంతవరకు సమస్యను వెంటనే పరిష్కరిస్తానని నావల్ల కానిది సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తానని అన్నారు.ఆర్ అండ్ ఆర్ సంబంధించి సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ మాట్లాడుతూ పోలవరం సెకండ్ ఫేస్ లో తొమ్మిది గ్రామాలను కలిపారని అన్నారు. వాల్పుర్ పేట 62ఆర్ అండ్ ఆర్ అప్లికేషన్లకు53 అప్రూవల్ అయ్యాయని,కూళ్లపాడు220ఆర్ అండ్ ఆర్ అప్లికేషన్ లకు154, కొండ్రాజుపేట274అప్లికేషన్లకు173,పండ్రాజు పల్లి341అప్లికేషన్లకు ఆర్ అండ్ ఆర్253,టేకుబాకా 227అప్లికేషన్లకు164,టేకుబోరు1001ఆర్ అండ్ ఆర్ అప్లికేషన్లకు764,పెద్దార్కూర్ 503అప్లికేషన్లకు381,శబరి కొత్తగూడెం450అప్లికేషన్లకు 318, కూనవరం1362 ఆర్ అండ్ ఆర్ అప్లికేషన్ లకు 887అప్రూవల్ అయ్యాయని అన్నారు.ఆర్ అండ్ ఆర్ 3147అప్రూవల్ కావలసినవి ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుజ్జ విజయ,ఎంపీడీవో ఆశీర్వాదం, డ్యూటీ ఎంపీడీవో జగన్నాథ రావు,ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి,సర్పంచులు కారం పార్వతి,సున్నం అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

### నెల్లిపాక నుండి విఆర్ పురం వరకు రహదారులకు మహర్దశ



**కూనవరం,పెన్ పవర్,ఫిబ్రవరి 10.**18 సంవత్సరాల క్రితం నెల్లిపాక నుండి వర రామచంద్రపురం వరకు వేసిన రహదారులు పెద్ద పెద్ద గుంతలు పడి వాహన చోదకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రహదారులకు మోక్షం ఎప్పుడని పెన్ పవర్ ఆర్ అండ్ బి జేఈ సిద్ధార్థను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ నెల్లిపాక నుండి గౌరీపేట వరకు,పోలిపాక నుంచి గొమ్ముగూడెం వరకు జగ్గవరం నుండి విఆర్ పురం వరకు 12 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం రహదారుల రూపురేఖలను మార్చనుందని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో రహదారులు 18 సంవత్సరాల క్రితం వేసిన రోడ్లకు ఇప్పుడు మోక్షం కలిగిందని,మార్చి నెల నుండి పనులను ప్రారంభిస్తామని అన్నారు.ప్రతి సంవత్సరం వరదలు రావడం రహదారులు కోతకు గురి కావడం,మరమ్మత్తులు చేయడం జరుగుతుందని తెలిపారు.మార్చి నెల నుండి పనులను ప్రారంభిస్తామని వాహనదారులకు ఎటువంటి సమస్యలు ఉండవని జేఈ సిద్ధార్థ అన్నారు.

## ఏపీ నిట్ లో ముగిసిన రాష్ట్రీయ కర్మయోగి శిక్షణ తరగతులు





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 10.**.భారత ప్రభుత్వ ఆధీనంలోని కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ (సిబీసీ) ఆధ్వర్యంలో రాష్ట్రీయ కర్మయోగి లార్జ్ స్కేల్ జన్ సేవా కార్యక్రమంపై నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) లోని టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులకు రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం మంగళవారం సాయంత్రం ముగిసింది. మిషన్ కర్మయోగి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిక్షణ తరగతులకు రోజుకు రెండు బ్యాచ్ ల చొప్పున రెండు రోజులకు కలిపి మొత్తం 122 మంది హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగులను సృజనాత్మకంగాను, వృత్తి నిపుణులుగాను, సేవా దృక్పథం కలిగిన వారిగాను తీర్చిదిద్దటమే ఈ కర్మ యోగి మిషన్ ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమానికి ఏపీ నిట్ డీన్ అకడమిక్, ఆచార్యులు డాక్టర్ ఎన్.జయరామ్, ఐఐటి హైదరాబాద్ సీనియర్ జాయింట్ రిజిస్ట్రార్ ఎం.బద్రీనాథ్, నిట్ వరంగల్ డిప్యూటీ రిజిస్ట్రార్ మణికాంత్, తిరుపతి ఐఐటి సీనియర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ అరుణ్ కళ్యాణ్, విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ ఇంచార్జ్ రిజిస్ట్రార్ శ్యామ్ కుమార్ మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ సామర్థ్యాలను, జ్ఞానాన్ని, నైపుణ్యాలను, సేవా భావాన్ని పెంపొందించుకునేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని వారు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ పనితీరును మెరుగుపరుచుకుని పారదర్శకమైన పరిపాలనను అందించడానికి, వికసిత భారత్ 2047 లక్ష్యాలను చేరుకోవడానికి ఈ శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. మాస్టర్ ట్రైనర్లు చెప్పిన విషయాలను శ్రద్ధగా వినటంతో పాటు తమకు తెలియని ఎన్నో కొత్త కొత్త విషయాలను ఈ శిక్షణ ద్వారా తెలుసుకున్నామని పలువురు నాన్ టీచింగ్ ఉద్యోగులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బీకే రవికాంత్, డీన్లు డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ కార్తీక్ శేషాద్రి, డాక్టర్ జీబి వీరేష్ కుమార్, డాక్టర్ హిమబిందు, పలువురు అసోసియేట్ డీన్లు, విభాగాధిపతులు, ఆచార్యులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## నిరుపయోగంగా శ్రీపర్రు సంపద కేంద్రం

స్వర్ణ గ్రామ పంచాయితీ, స్వర్ణ వార్డు అనే విధంగా కూటమి ప్రభుత్వం అడుతులు వేస్తోంది. దీనికి ప్రణాళక రచన చేసింది. కార్యక్రమాలను అమలు కోసం ఎస్.జి.ఎస్ డబ్ల్యూ అధికారిగా డిప్యూటీ ఎంపిడివోలకు కూటమి ప్రభుత్వం బాద్యతలు అప్పగించింది. ఏలూరు మండలంలో అధికారులు మాత్రం ఆదిశగా విధులు నిర్వహంచడం లేదనే ఆరోపణలు వ్యక్తమౌతున్నాయి.








- కృత్రిమ ఎరువు తయారీ లేదు
- కేంద్రం లోపల,వెలుపల అపరిశుభ్రత

**ఏలూరు పిబ్రవరి 10 పెన్‌పవర్**:గ్రామంలో జీరో మేనేజ్‌మెంట్ నిర్వహణ కోసం లక్షలాది రూపాయలతో నిర్మించిన సంపద కేంద్రం నిర్వహణ లేమితో నిరుపయోగంగా మారింది.వైకాపా ప్రభుత్వం సంపద కేంద్రాలకు నిధులు మంజూరు చేయకపోవడంతో గత ఐదేళ్లుగా వినియోగం లోకి రాలేదు. గ్రామంలోని ఇళ్లనుండి చెత్తను సేకరించే హరిత రాయబారుల ద్వారా సంపద కేంద్రానికి చేర్చిడంలేదు.సంపద కేంద్రం లోపల,వెలుపలు పంటకాలువ గట్టుపొడవునా పారబోసి గ్రామస్థులకు అపరిశుభ్రవాతావరణం కలుగజేస్తున్నారు.కేంద్రానికి రైతుల నుండి పేడ సేకరించి,50శాతం వర్మీ ఇచ్చుటకు ఒప్పందం చేసుకోవాల్సి ఉంది.అటువంటి పేడ సేకరణకూడా రైతుల నుండి సేకరించడం లేదు.దీంతో సంపర కేంద్రం నర్వహణ లేమితో నిరుపయోగంగా మారింది.అధికారులు చర్యలు తీసుకుని సంపద కేంద్రం వద్ద అపరిశుభ్రతను తొలగించి,సంపద కేంద్రంలో వర్మీకంపోస్ట్ తయారయ్యేలా చర్యలు తీసుకోవాలని రైతులు,గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అగ్ని ప్రమాదం బాధితులకు 10000 ఆర్థిక సహాయం అందజేసిన వైసీపీ ఇంచార్జి వడ్డీ రఘురామ్





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 10.**తాడేపల్లిగూడెం మండలం జగ్గన్నపేట గ్రామములో బొల్లం సుబ్బరాజుకు చెందిన పశు వుల పాక మరియు గడ్డివాము గత రాత్రి ప్రమాదవసాత్తు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైసిపి ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు వెంటనే స్పందించి జగ్గనపేట లోని ప్రమాద ఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు. బాధితులతో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరు, ఆస్థి నష్టం వివరాలు తెలుసుకున్నారు. బొల్లం సుబ్బరాజుని ఓదార్చి తక్షణమే 10000/- (పదివేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మాణం పూర్తికాని సౌచాలయం



**ఏలూరు ఫిబ్రవరి 10 పెన్ పవర్:** ఏలూరు రూరల్ మండలం శ్రీపర్రు గ్రామ సచివాలయం ఆవరణలో ఉద్యోగులు, అక్కడికి వచ్చే ప్రజల కోసం స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ. మూడు లక్షల చొప్పున కేటాయించి సౌచాలయం నిర్మాణం రెండేళ్ల క్రితం ప్రారంభించారు. వైసిపి ప్రభుత్వం లో హడావిడిగా నిర్మాణం మొదలుపెట్టినా ఎంతవరకు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురాలేదు. కార్యాలయ సిబ్బంది, అక్కడకు వచ్చే ప్రజలు సౌచాలయం అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారు. మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకొని సౌచాలయాన్ని అందుబాటులోకి తేవాలని సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు కోరుతున్నారు.


## ప్రమాద బాధితులకు అండగా జనసేన ఉంటుంది. ఇంచార్జ్ సువర్ణ రాజు.



**గోపాలపురం పెన్ పవర్ ఫిబ్రవరి 10.** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి జన సైనికులు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గం ఇన్చార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు అన్నారు. దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామానికి చెందిన జనసైనికులు వెలగన కోటి, తాతపూడి సుబ్బారావు లో ఇటీవల రాజమహేంద్రవరం బ్రిడ్జి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబాలను జనసైనికులతో కలిసి సువర్ణ రాజు మంగళవారం కలిసి పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా సువర్ణరాజు మాట్లాడుతూ తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బాటలోనే జనసైనికులు పయనిస్తున్నామన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి అన్న పవన్ మాట జనసైనికులు తూచా తప్పకుండా పాటిస్తున్నారని కొనియాడారు. ఎవరికి ఏ సమయంలో ఏ ఆపద సంభవించిన మేమున్నాము అని జనసైనికులు బాధితులకు భరోసా ఇస్తూ తమ వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో భాగంగా బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అనిశెట్టి గంగరాజు, ఫైవ్ మెన్ కమిటి సభ్యులు మాదారపు వెంకటేశ్వరరావు, బల్ల రాము, గుడిసె వెంకటరత్నం, పట్టపు శివ, టీవీఎస్ ఎన్ రెడ్డి, దుగ్గిన గంగాధరం, సంభా బాల శ్రీనివాస్, పాపోలు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## వరుసగా మూడో ఏడాది నూరుశాతం యాక్టివేషన్

- ఏలేశ్వరం శాటిలైట్ ఎల్ఐసి బ్రాంచ్ ఘనత
- బ్రాంచ్ మేనేజర్ సుబ్బారెడ్డి



**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 10:** 69 సంవత్సరాల జీవిత బీమా సంస్థ చరిత్రలో వరుసగా మూడు సంవత్సరాలు కేవలం ఒక నెల వ్యవధిలోనే నూరుశాతం యాక్టివేషన్ సాధించిన ఘనత ఏలేశ్వరం శాటిలైట్ ఎల్ఐసి బ్రాంచ్‌కు దక్కిందని ఏలేశ్వరం ఎస్ఓ బ్రాంచ్ మేనేజర్ ఎం.వి. సుబ్బారెడ్డి తెలిపారు. మంగళవారం గంగవరం, అడ్డతీగల, వై.రామవరం, రాజవొమ్మంగి మండలాల్లో పలు గ్రామాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సౌత్ సెంట్రల్ జోన్‌లో నూరుశాతం యాక్టివేషన్ సాధించిన ఏకైక శాటిలైట్ బ్రాంచ్‌గా ఏలేశ్వరం నిలిచిందన్నారు. ఈ విజయానికి కారణం స్థానిక ఏజెంట్లు అందిస్తున్న నిబద్ధతతో కూడిన సేవలేనని పేర్కొన్నారు.

పాలసీ బడ్జెట్ లక్ష్యాలు, ప్రీమియం బడ్జెట్ లక్ష్యాల సాధనలో రాజమండ్రి డివిజన్‌లో ప్రథమ స్థానంలో కొనసాగుతున్నామని, జోనల్ స్థాయిలో కూడా ఉన్నత స్థానాన్ని దక్కించుకున్నామని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో బీమా సేవలను మరింత విస్తరించి, ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఏజెంట్లు సమిష్టిగా కృషి చేస్తూ సంస్థ ప్రతిష్ఠను మరింత పెంచుతున్నారని ఆయన అభినందించారు.

## 900 కిలోల గంజాయి సరఫరా కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్

**అంతర్‌రాష్ట్ర సమన్వయంతో గంగవరం పోలీసుల విజయం**



**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 10:** పోలవరం జిల్లా ఎస్పి అమిత్ బర్దార్ ఆదేశాల మేరకు, రంపచోడవరం ఎస్‌డిపిఓ జి. సాయి ప్రశాంత్ పర్యవేక్షణలో గంగవరం పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఏడాది సెప్టెంబర్లో నమోదు అయిన గంజాయి కేసులో కీలక పురోగతి సాధించారు. సుమారు 900 కిలోల గంజాయి సరఫరా చేసిన ముఠాపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టి ప్రధాన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి విలేకరులకు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి ఇతరులకు డబ్బులు పంపిణీ చేసి నేరానికి సహకరించిన ప్రధాన ముద్దాయి ఒడిశా రాష్ట్రం మల్కాజ్గిరి జగదీష్ బిస్వాస్ (37) పరారీలో ఉండగా పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని పట్టుకునేందుకు అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. నరసింహమూర్తి, గంగవరం ఎస్.ఐ బి. వెంకటేష్ మరియు గంగవరం పోలీస్ సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి చాకచక్యంగా దర్యాప్తు నిర్వహించారు. సీడీఆర్ విశ్లేషణ, పోలీస్ టెక్నాలజీ యాప్‌లు, ఇన్ఫార్మర్ నెట్‌వర్క్, డిజిటల్ ఫైనాన్షియల్ లావాదేవీల ట్రాకింగ్, సర్వైలెన్స్, టెక్నికల్ ఇంటెలిజెన్స్, అంతర్‌రాష్ట్ర సమన్వయం వంటి ఆధునిక పద్ధతులను వినియోగించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు హుకుంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం. 05/2026 కేసులో కూడా సుమారు 100 కిలోల గంజాయి సరఫరా చేసి పరారీలో ఉన్నట్లు వెల్లడైంది. అదుపులోకి తీసుకున్న నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

గంజాయి వంటి మత్తుపదార్థాల అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, గట్టి నిఘా, అంతర్‌రాష్ట్ర సమన్వయంతో చర్యలు కొనసాగిస్తోందని అధికారులు తెలిపారు. ఇలాంటి నేరాలలో పాల్పడేవారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.

ఈ కేసులో చాకచక్యంగా నిందితుడిని పట్టుకున్న సి.ఐ బి. నరసింహమూర్తి, ఎస్.ఐ బి. వెంకటేష్ మరియు గంగవరం పోలీస్ సిబ్బందిని జిల్లా పోలీస్ అధికారులు అభినందించారు.

## మహిళా అభివృద్ధి ప్రదాత సీఎం చంద్రబాబు.ఎమ్మెల్యే మద్దిపాటి.





**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 10.** రాష్ట్రంలోని మహిళలను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. మండలంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మంగళవారం పాల్గొన్నారు. గంగోలు గ్రామ పంచాయితీ పరిధిలో సుమారు రెండు కోట్ల అభివృద్ధి పనులకు ఆయన స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డ్వాక్రామహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. గతంలో మహిళలు ఎదుర్కొన్న ఇబ్బందులు డ్వాక్రా సంఘాల ఏర్పాటు అనంతరం ప్రస్తుత ఆర్థిక స్థితిగతులపై మహిళలతో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మహిళల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మహిళలు తమ కాలపై తమ నిలబడి స్వయంగా శక్తిగా ఎదిగినప్పుడే కుటుంబ వ్యవస్థ బలోపేతం అవుతుందని నాడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూర దృష్టితో ఆలోచించి చెప్పారన్నారు. ఆ ఆలోచనను ఆచరణాత్మకంగా అంకురార్పణ చేశారన్నారు. దీంతో మహిళలు ఆర్థిక స్వలంబన దిశగా ముందుకెళుతున్నార న్నారు. ప్రస్తుతం డ్వాక్రా మహిళలు సాధించిన ఆర్థిక పురోగతి కారణంగా సమాజంలో వివక్ష దాడులు తగ్గాయ న్నారు. మనకు అన్నగా నిలిచిన నాయకులకు మీ వంతు అండగా నిలబడాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం శతాబ్దికాలంగా రహదారి లేక ఇబ్బందులు పడుతున్న నరసన్న పాలెం రహదారి నిర్మాణానికి భూమి పూజ చేశారు. రహదారి నిర్మాణ సమస్య ను తాను గ్రహించానన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం నరసన్న పాలెం గ్రామ రహదారి కి ఉపాధి హామీ నిధులు సుమారు కోటి పది లక్షల రూపాయలతో రహదారి నిర్మించడం జరుగుతుందన్నారు. హుకుంపేట గ్రామంలో ఉపాధి హామీ నిధులు 32 లక్షల రూపాయలతో నిర్మించి తలపెట్టిన పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మద్దిపాటి భూమి పూజ చేశారు. అదేవిధంగా హుకుంపేట గ్రామానికి చెందిన దాత హోతా రాజా ఆరు లక్షల ఆర్థిక సహాయంతో నిర్మించిన సత్యసాయి త్రాగునీరు ట్యాంకులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాకే గంగారాణి, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, టిడిపిగ్రామ కమిటీ అధ్యక్షుడు మాండలిక రమణమూర్తి, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు కొర్లపాటి రాము, జిల్లా మీడియా కోఆర్డినేటర్ రొంగల సత్యనారాయణ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు వేముల నాగరాజు, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కాకర్ల రామ తులసి, మండల మహిళా అధ్యక్షురాలు ముత్యాల పద్మప్రియ, సొసైటీ అధ్యక్షుడు గద్దె హరిబాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు పసుమర్తి రాఘవ చౌదరి, నందమూరి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి చదలవాడ జగజ్జీవన్ రావు, స్వయం సహాయక సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇన్వర్టర్ బ్యాటరీలు బహుకరణ



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 10:** అమలాపురం రూరల్ మండలం బండారులంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గర్భిణీలు, చిన్న పిల్లలకు వేసే వ్యాక్సిన్లు భద్రపరిచే ఐఎల్ఆర్ ఫ్రిజ్ నిర్వహణ కోసం ఇన్వర్టర్ బ్యాటరీలు అందించేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. చింతా అత్తిలింగం, ఆయన సోదరులు కలిసి రూ 20వేలు విలువచేసే రెండు ఇన్వర్టర్ బ్యాటరీలను పీహెచ్సీకి అందజేసి సేవాభావాన్ని చాటుకున్నారు. అదేవిధంగా లెప్రసీ పక్షోత్సవాల్లో భాగంగా అమలాపురం టౌన్ బ్యాంక్, గ్రామస్తుల సహకారంతో వ్యాధిగ్రస్తులకు దుప్పట్లు, టవల్స్, పండ్లు, నిత్యవసర సరుకులు అందజేసి మానవత్వాన్ని నిరూపించుకున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు చేతుల మీదగా వీటిని అందజేశారు. తొలుత గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎం అండ్ హెచ్ ఓ భరతలక్ష్మి, గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత, శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు పిచ్చిక శ్యామ్, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, ఉప్పుగంటి భాస్కరరావు, చింతపట్ల గంగ సత్యనారాయణ, డాక్టర్ గౌతమి, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## మన ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలి: ఎమ్మెల్యే బొలిశెట్టి




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 10.** ప్రజలు తమ ఇంటితోపాటు చుట్టుపక్కల పరిసరాల పరిశుభ్రతపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం మెప్మా రిసోర్స్ పర్సన్ లకు పారిశుధ్య నిర్వహణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటిని శుభ్రం చేసుకుని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయటం కాకుండా ఇంటి చుట్టుపక్కల పరిసరాలను కూడా కాలుష్యరహితంగా, పరిశుభ్రంగా ఉండే విధంగా శ్రద్ధ వహించాలని అన్నారు. ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా కాటన్ సంచులను వాడటం అలవాటు చేసుకోవాలన్నారు. గూడెం మీదుగా ప్రవహిస్తున్న గోదావరి కాలువను కలుషితం కాకుండా కాపాడుకోవాలని అన్నారు. పట్టణంలోని మురుగునీరు కాలువలో కలవకుండా పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో తాను చైర్మన్ గా ఉన్న సమయంలో కంపోస్ట్ యార్డుకు 10 ఎకరాలు,విద్యుత్ ప్లాంట్ కు 5 ఎకరాలు కేటాయించామని అన్నారు. గత ప్రభుత్వం ఆ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లు నిర్మించి బాధ్యతారహితంగా వ్యవహరించిందని విమర్శించారు. పురపాలక సంఘం ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తే ప్రభుత్వ సర్వేలో మంచి రేటింగ్ వస్తుందని తద్వారా అధిక నిధులు మంజూరు అవుతాయని అన్నారు. ఈ విషయంపై సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని కాలుష్యరాహిత సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో పని చేస్తుందని అన్నారు. పురపాలక సంఘానికి మరిన్ని ఉత్తమ సేవా అవార్డులు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, గుండుమోగుల పద్మప్రియ, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి. - జగదీశ్వరి.



**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 10.** కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతున్నదని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నిర్వాహకురాలు కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. పోలవరం నియోజకవర్గంలోని కొయ్యలగూడెం మండలం రామానుజపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న త్రాగునీటి ట్యాంక్ కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజుతో కలిసి జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బాలరాజు తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందదాయకం అన్నారు. ప్రజల కు కనీస సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం దే అన్నారు. అందులో భాగంగానే ప్రజా అవసరాలను తెలుసుకొని వారికి అవసరమైన త్రాగు నీటిట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. కూడా మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చెయ్యడం జరిగిందన్నారు. స్థానిక శాసనసభ్యులు సహకారంతో రహదారుల నిర్మాణం, త్రాగునీటి ట్యాంకులు ఏర్పాటు, వివిధ రకాల ఆరోగ్యకరమైన ఇబ్బందులతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం వంటి మహోన్నత కార్యక్రమాలను ఎమ్మెల్యే బాలరాజు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రవికుమార్, కొయ్యలగూడెం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి రామారావు, జనసేన పార్టీ అధ్యక్షులు యరమల రాజు, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టిసీమ శివాలయానికి రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్, నీరుకొండ..



**కోరుకొండ, పెన్ పవర్, ఫిబ్రవరి 10:** రాజ్యసభ సభ్యుల విజయేంద్ర ప్రసాద్ తో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నిరుకొండ వీరన్న చౌదరి పట్టిసీమ శివాలయానికి వెళ్లారు. మంగళవారం ఉదయం కొవ్వూరు లో గోపాదాల వద్ద సందర్శించి అక్కడనుండి బోటు మీద పట్టిసీమ బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# జిల్లాలో రంగంపేట, బొమ్మూరు పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీలు

✸ ఏలూరు రేంజ్ ఐజి జీ.వి.జీ అశోక్ కుమార్



**రాజమహేంద్రవరం,పెన్ పవర్ ఫిబ్రవరి 10:**జిల్లా అంతట సైబర్ నేరాలు, సోషల్ మీడియా, యాంటీ డ్రగ్స్ రోడ్డు భద్రతా నియమాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనిమహిళలు, బాలికలపై జరిగే నేరాల పట్ల మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలనిఈ వార్షిక తనిఖీ నిమిత్తం జిల్లాకి విచ్చేసిన ఏలూరు రేంజ్ ఐ.జి కి తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఇతర పోలీసు అధికారులు ఘన స్వాగతం పలికినారు.
అనంతరం రిజర్వ్ పోలీస్ వారి గౌరవ వందనం స్వీకరించిన ఐ.జి ఈ వార్షిక తనిఖీల లో ఐ.జి పోలీస్ స్టేషన్లో నిర్వహించే పలు రికార్డులను, సీసీ కెమెరాలను పరిశీలించి, నమోదైన కేసులపై ఆరా తీసినారు. అనంతరం కేసులకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చినారు. ఈ సందర్భంగా ఐ.జి మాట్లాడుతూ... జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకై తీసుకుంటున్న చర్యల గురించి జిల్లా ఎస్పీ తో చర్చించడం జరిగిందన్నారు. సిబ్బంది అందరూ శాంతి భద్రతలకు భంగం కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. సమస్యలతో పోలీస్ స్టేషన్ను ఆశ్రయించే ప్రజల పట్ల సానుభూతి ప్రదర్శిస్తూ వారి సమస్యలను చట్ట పరిధిలో విచారణ జరిపి పరిష్కారం అందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో నేరాల నియంత్రణకు రాత్రిపూట గస్తీని పెంచాలని, సిబ్బంది సంక్షేమ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. బొమ్మూరు పోలీస్ స్టేషన్ నందు కోర్ట్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు నిమిత్తం నిర్మించిన నూతన భవనాన్ని ఐజి గారు మరియు జిల్లా ఎస్పీ ప్రారంభించినారు.అనంతరం మీడియా సమావేశంలో ఐ.జి మాట్లాడుతూ... రానున్న శివరాత్రి సందర్భంగా గోదావరి ఘాట్లు శివాలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, డ్రోన్ కెమెరాలు సోలార్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, క్యూలైన్ల వద్ద ట్రాఫిక్ కు ఎటువంటి అంతరయం లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అవసరమైన చోట తాత్కాలిక కంట్రోల్ రూమ్లను కూడా ఏర్పాటు చేస్తున్నామ న్నారు.తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, దీనిలో భాగంగానే విశ్వాసనీయ సమాచారం మేరకు కొవ్వూరు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ రవాణా చేస్తున్న కొంతమందిని అదుపులో తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 19 మందిపై పి ఐ టీ అమలు చేశామన్నారు.రోడ్డుపై ప్రయాణం చేసే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఐ.జి గారు మరియు జిల్లా ఎస్పీ మొక్కలు నాటినారు. ఈ వార్షిక తనిఖీలలో డీఎస్పీ( ఈస్ట్ జోన్) శ్రీమతి బి. విద్య గారు, డి.ఎస్.పి (సౌత్ జోన్) శ్రీమతి భవ్య కిషోర్ , ఇన్స్పెక్టర్ (అనపర్తి) సుమంత్ , ఇన్స్పెక్టర్ (బొమ్మూరు) కాశీ విశ్వనాథ్ సబ్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 10:**స్థానిక గాంధీపురంలో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి నివాసంలో 23 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి రూ .11 లక్షల రూపాయల చెక్కులను, 7 లక్షల విలువైన రెండు ఎలఓసిలు అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు సిఎం సహాయ నిధి ద్వారా ఇతోధికంగా సహాయం అందుతోందన్నారు. పేదలకు, మధ్య తరగతి కుటుంబాలను ఆదుకునేందుకు తమ వంతు బాధ్యతగా పారదర్శకంగా లబ్ధిదారులను గుర్తించి వాటికి అవసరమైన అన్ని పత్రాలతో సిఎం రిలీఫ్ ఫండ్కు ఆరోగ్యశ్రీ ద్వారా వర్తించని వాటికి ఈ సహాయం అందిస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ సేవలను మరింతగా విస్తరించాల్సి ఉందని, దీనిపై అసెంబ్లీలో ప్రభుత్వం దష్టికి తీసుకుని వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్మన్ మార్ని వాసుదేవ్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, రూరల్ టీడీపీ అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, కడియం మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్లు పండూరి అప్పారావు, దాలిపర్తి వేమన, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, నున్న కృష్ణ, కూరుకురి కిషోర్, మట్టా శ్రీను, నిమ్మలపూడి రామకృష్ణ, దుద్దుపూడి రమేష్, ఏడాకుల వెంకటేశ్వరరావు, చలమూరి సత్యనారాయణ, కుంచే హనుమంతరావు, సింగవరపు సత్యనారాయణ, పుక్కళ్ళ రాజు, గుర్రపు సత్యనారాయణ, తూము శ్రీను, ముమ్మిడి దేవీ నాగేశ్వరరావు, సురపురెడ్డి భరత్, బత్తుల వాసు, గోరు నాగేశ్వరరావు, దొంతంశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది నిర్లక్ష్యం నీడలో పెద్ద యాగనమిల్లి అంగన్ వాడి కేంద్రం నిర్వహణ





**ఏలూరు అక్టోబర్ 10 పెన్ పవర్:** ఏలూరు అర్బన్ ప్రాజెక్ట్ చేటపర్రు సెక్టార్-1 పరిధిలోని ఏలూరు రూరల్ మండలం పెద్ద యాగనమిల్లి అంగన్వాడి కేంద్రం సిబ్బంది, పర్యవేక్షణ అధికారుల లోపం కారణంగా నిర్వహణ అస్తవ్యస్తంగా తయారయింది. కేంద్రంలో 14 మంది చిన్నారులు ఉండగా, మంగళవారం 10 మంది చిన్నారులు కేంద్రానికి హాజరయ్యారు. సెంటర్లో మెనూ చార్ట్ ప్రదర్శన లేదు, మెనూ ప్రకారం మంగళవారం చిన్నారులకు పులిహోర, పప్పుతో భోజనం పెట్టాలి. కానీ రెండు గుడ్లను తోటకూరతో కలిపి పదిమంది చిన్నారులకు చాలీచాలని భోజనం అందించారు. చిన్నారులకు భోజనం అందించే సమయంలో టీచర్ కేంద్రంలో లేరు. మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాల వరకు విద్యార్థులకు భోజనం పెట్టలేదు. కేంద్రంలో చిన్నారులకు తాగునీటి సదుపాయం లేదు. శుద్ధ జలం అందించే ఫిల్టర్ ఉన్నప్పటికీ, దానికి వాటర్ ట్యాంక్ కనెక్షన్ లేక అది చిన్నారుల తాగునీటికి అందుబాటులో లేదు. చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు ఆరోగ్యకరమైన పోషకాహారం అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన పోర్షన్ వాటిక లో మొక్కలు ఎండిపోయాయి పోస్టల్ వాటిక పిచ్చి మొక్కలతో అధ్వానంగా మారింది. బయట నుండి కొనుగోలు చేసి కూరగాయలనే తీసుకొచ్చి వినియోగిస్తున్నారు. ఈ కేంద్రాన్ని సిడిపిఓ గత ఏడాది అక్టోబర్ 25న సందర్శించారని కేంద్రం సిబ్బంది చెబుతున్నారు. తదుపరి కేంద్రాన్ని సందర్శించిన దాఖలాలు లేవు. సెక్టార్ సూపర్వైజర్ కూడా సందర్శించిన దాఖలాలు అంతంత అంతంత మాత్రమేనని చిన్నారులు తల్లిదండ్రులు వ్యాఖ్యానిస్తున్నారు. సమగ్ర సిసి ప్రాజెక్ట్ డైరెక్టర్ చర్యలు తీసుకుని కేంద్రం నిర్వహణను మెరుగుపరచాలని గ్రామస్తులు కోరుచున్నారు. ఈ విషయమై సెక్టార్ వన్ సూపర్వైజర్ సత్యాను చరవాణిలో పెన్ పవర్ ప్రతినిధి రామ్మోహన్ సంప్రదించడానికి ప్రయత్నించగా ఆమె అందుబాటులోకి రాలేదు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## బి సి సింహగర్జన మహాసభను విజయవంతం చేయాలి..

-పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బిసివై పార్టీ కన్వీనర్ గొంప శివకుమార్ యాదవ్.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, ఫిబ్రవరి 10:**ఈనెల 22 న విజయవాడ,గుంటూరు మధ్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న మైదానంలో నిర్వహించ తలపెట్టిన బి సి.సింహగర్జన మహాసభను విజయవంతం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం బి.సి.వై పార్టీ కన్వీనర్ గొంప శివకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం నియోజకవర్గం కేంద్రమైన ప్రత్తిపాడులో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ వద్ద మంగళవారం భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా బీసీవై పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 22న నిర్వహించే బి సి సింహాగర్జన పోస్టర్ ను శివ కుమార్ యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం శివ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీసీలపై జరుగుతున్న దాడులు, మోసపూరిత రాజకీయాలపై అవగాహన కల్పించారు. బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ నాయకత్వంలో నిర్వహించే ఈ మహాసభకు ప్రత్తిపాడు నియోజవర్గం నుండి వేలాది గా ప్రజలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రం అంతటా బీసీ సింహ గర్జన ప్రతిధ్వని వినిపించాల్సిందేనని బీసీవై పార్టీ శ్రేణులుకు, బీసీ నాయకులకు, బీసీ యువతకు, రైతులకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ నాయకులు సి రాయవరం మాజీ సర్పంచ్ దేవర శ్రీను, కోన గంగాధర్, ఈకార్యక్రమానికి సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కూడా మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చి అప్పలరాజు,మదినే నూకరాజు, ఎడ్ల వీరాస్వామి, గోనగాల వెంకటరమణ, రాజారావు, లక్ష్మీనారాయణ, మెల్లిపాక నాగబాబు తదితర తదితర సీమాంధ్ర సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి10:**కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్లు ను రద్దు చేయాలని ఫిబ్రవరి 12 న దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మె ,బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు అక్కడ నుండి చెక్ పోస్ట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బంద్ ను జయప్రదం చేయాలని వర్తక సంఘాలకు ప్రత్తిపాడు విద్యాసంస్థలకు బంద్ నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ బ్రిటిష్ నాటి కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో మోడీ ప్రభుత్వం రద్దు చేయడాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నామన్నారు. గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల నుండి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల డిపార్ట్మెంటులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల వరకు నష్టదాయకంగా లేబర్ కోడ్లు ఉన్నాయని తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వం మోడీ తగిన మూల్యం చెల్లించవలసి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ ఫిబ్రవరి 12వ తారీఖున జరుగుతున్న సార్వత్రిక సమ్మె ,బంద్ ను ప్రత్తిపాడు మండల పరిసర ప్రాంతాల్లో కార్మికులు ,వ్యవసాయ కార్మికులు ,ప్రజలు పాల్గొని ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు నిట్ల శ్రీను ,శీరం సత్తిబాబు , గంజి కామేశ్వరరావు ,పి రాజు ,సుబ్బలక్ష్మి ,సత్యవతి,కె సతీష్ కుమార్, కె.శివ, ప్రసాద్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 489 మంది అర్హులైన జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్లు జారీ

జర్నలిజం పేరిట అనైతిక ధోరణులను సహించం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ, పెన్ పవర్,ఫిబ్రవరి 10:**కాకినాడ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ రెండవ విడత సమావేశం మంగళవారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధ్యక్షతన నిర్వహించబడింది.ఈ సమావేశంలో 20262027 ద్వైవార్షిక కాలానికి అక్రిడిటేషన్ల కోసం మీడియా సంస్థలు, వారి ప్రతినిధుల నుంచి అందిన 311 దరఖాస్తులను ఆంధ్రప్రదేశ్ మీడియా అక్రిడిటేషన్ నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన 252 మందికి అక్రిడిటేషన్లు మంజూరు చేశారు. అర్హత పత్రాలు సమర్పించని 59 దరఖాస్తులను డిఫర్ చేశారు.గత నెల 29న జరిగిన తొలి సమావేశంలో 237 మందికి అక్రిడిటేషన్లు మంజూరు కాగా, రెండవ సమావేశంలో మరో 252 మందికి ఆమోదం లభించడంతో ఇప్పటివరకు మొత్తం 489 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. త్వరలోనే అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, సమాజ సంక్షేమం కోసం జర్నలిస్టులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన కోరారు. అలాగే, కొంతమంది జర్నలిస్టులు ప్రతికూల వార్తలు ప్రచురిస్తామని అన్నవరం దేవస్థానం, సంక్షేమ హాస్టళ్ల అధికారులను ఫోన్ ద్వారా బెదిరించిన ఘటనలు తన దృష్టికి వచ్చాయని తెలిపారు. అక్రమాలు జరిగితే వార్తలుగా ప్రచురించాలి గానీ, బెదిరింపులకు పాల్పడకూడదని స్పష్టం చేశారు. అటువంటి చర్యలకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జర్నలిస్ట్ సంఘాలు కూడా ఇటువంటి అవాంఛనీయ ధోరణులను అరికట్టేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో కమిటీ మెంబర్ కన్వీనర్, డీఐపీఆర్ఓ ఆర్.వి.ఎస్. రామచంద్ర రావు, ఎక్స్ఆఫిషియో సభ్యులు, డీఆర్ఓ టి.తిప్పేనాయక్తో పాటు కమిటీ సభ్యులు శివన్నారాయణ రెడ్డి, వి.ఎం.ఎన్. లక్ష్మణ్, జి.శోభన్ బాబు,వి.నవీన్ రాజ్ , వి.సాయినాథ్, కె.శ్రీనివాసరావు, టి.పల్లవరాజు, ఎస్.త్రిమూర్తులు, యం.కామేశ్వరరావు, పి.రాంబాబు, ఎన్.కె.దుర్రానీ, సిహెచ్.రాజారమేష్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అల్ డిజి టెక్ క్యాంపస్ ప్లేస్మెంట్స్లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

రాష్ట్ర వ్యాప్తంగా 3003 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక




**కాకినాడ పెన్ పవర్, ఫిబ్రవరి 10:** ప్రముఖ గ్లోబల్ డిజిటల్ బిజినెస్ సొల్యూషన్స్ సంస్థ అల్ డిజి టెక్ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్లో ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల విద్యార్థులు విశేష ప్రతిభను కనబరిచి రాష్ట్ర వ్యాప్తంగా 3003 మంది డిగ్రీ విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలిపారు.విద్యతో పాటు క్రమశిక్షణ, నాణ్యమైన శిక్షణకు ప్రాధాన్యం ఇస్తున్న ఆదిత్య విద్యాసంస్థలు మరోసారి తమ అకడమిక్ బలాన్ని నిరూపించు కున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందిన సంస్థ నిర్వహించిన ఈ ప్లేస్మెంట్ కార్యక్రమంలో ఆదిత్య విద్యార్థులు విజయవంతంగా నిలవడం ఎంతో సంతోషకరమన్నారు.విద్యార్థుల్లో టెక్నికల్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించే విధంగా కళాశాలలు అందిస్తున్న శిక్షణే ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. డిగ్రీ సిలబస్కు అనుసంధానంగా క్యాంపస్ రిక్రూట్మెంట్ శిక్షణ, కంపెనీ-బేస్డ్ ట్రైనింగ్ అందిస్తున్నామని వివరించారు.
విద్యార్థులను ఉద్యోగావకాశాలకు సంపూర్ణంగా సిద్ధం చేయడమే లక్ష్యంగా కళాశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఎంపికైన విద్యార్థులకు ఆకర్షణీయమైన వేతన ప్యాకేజీతో పాటు సంస్థలో వేగంగా ఎదగడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ ఎన్. సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు, ప్రిన్సిపాల్స్, ప్లేస్మెంట్ కో-ఆర్డినేటర్లు హృదయ పూర్వకంగా అభినందించారు.

# వరల్డ్ కప్ రికార్డు నెలకొల్పిన న్యూజిలాండ్ ఓపెనర్లు

**యూఏఈపై 10 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ ఘన విజయం**

**ప్రపంచకప్ చరిత్రలోనే రికార్డు ఓపెనింగ్ భాగస్వామ్యం నమోదు**

**విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో చెలరేగిన ఓపెనర్లు టిమ్ సీఫెర్ట్, ఫిన్ అలెన్**

**తొలుత బ్యాటింగ్ చేసి 173 పరుగులు చేసిన యూఏఈ**

**15.2 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా ఛేదించిన కివీస్**



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ తమ జైత్రయాత్రను కొనసాగించింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా మంగళవారం జరిగిన గ్రూప్-సి మ్యాచ్‌లో, యూఏఈపై 10 వికెట్ల తేడాతో రికార్డు విజయాన్ని నమోదు చేసింది. కివీస్ ఓపెనర్లు టిమ్ సీఫెర్ట్, ఫిన్ అలెన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగి, టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పి చరిత్ర సృష్టించారు. ఈ విజయంతో చెన్నైలో ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ గెలిచిన కివీస్, గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచింది. యూఏఈ నిర్దేశించిన 174 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ కేవలం 15.2 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా ఛేదించింది. ఆరంభం నుంచే యూఏఈ బౌలర్లపై విరుచుకుపడిన సీఫెర్ట్ (42 బంతుల్లో 89 నాటౌట్), అలెన్ (50 బంతుల్లో 84 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. తొలి 6 ఓవర్ల పవర్‌ప్లేలోనే 78 పరుగులు రాబట్టి మ్యాచ్‌ను పూర్తిగా ఏకపక్షం చేసేశారు. ఈ క్రమంలో వీరిద్దరూ అజేయంగా 175 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి కొత్త ప్రపంచ రికార్డు సృష్టించారు. అంతకుముందు, యూఏఈ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో యూఏఈకి ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. కెప్టెన్ మహమ్మద్ వసీం (66 నాటౌట్), అలిషాన్ షరాఫు (55) అర్ధశతకాలతో రాణించారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 107 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. కివీస్ బౌలర్లలో మాట్ హెన్రీ రెండు వికెట్లు తీయగా, మిచెల్ శాంట్నర్ ఒక వికెట్ పడగొట్టాడు. ఈ విజయంతో న్యూజిలాండ్ గ్రూప్-సిలో తన రెండో విజయాన్ని నమోదు చేయగా, యూఏఈ ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ ఓటమిపాలైంది.

# షాడ్లీ వాన్ షాల్క్‌విక్.. అదరగొడుతున్న USA బౌలర్.. ఒకే ఓవర్‌శ్రీలో పాక్‌శ్రీను కోలుకోలేని దెబ్బ కొట్టాడు !

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖూూ బౌలర్ షాడ్లీ వాన్ షాల్క్‌విక్ పాకిస్తాన్‌శ్రీతో జరిగిన మ్యాచ్‌శ్రీలోనూ అదరగొట్టాడు. ఒకే ఓవర్‌శ్రీలో రెండు వికెట్లు పడగొట్టి అప్పటి దాకా దూకుడుగా ఆడుతున్న పాక్‌శ్రీను దెబ్బ కొట్టాడు. రెండు సిక్సులు, ఒక ఫోర్ కొట్టి స్కోర్ బోర్డును పరుగులు పెట్టిస్తున్న సయీమ్ అయూబ్ వికెట్ తీశాడు. అదే ఓవర్‌ఎలో పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా వికెట్ కూడా తీసి పాక్‌శ్రీకు చుక్కలు చూపించాడు. ఈ రెండు వికెట్లు తీసిన సమయానికి షాల్క్‌విక్ 2 ఓవర్లు బౌలింగ్ చేసి 8 పరుగులు మాత్రమే ఇచ్చాడు. టీమిండియాను బెంబేలెత్తించిన బౌలర్ కూడా షాల్క్‌విక్ కావడం గమనార్హం. సౌతాఫ్రికా సంతతికి చెందిన అమెరికా బౌలర్ షాడ్లీ వాన్ షాల్క్‌విక్ అద్భుత స్పెల్‌తో ఇండియా బ్యాటింగ్ నడ్డి విరిచాడు. ఆరో ఓవర్లో ఏకంగా మూడు వికెట్లు పడగొట్టి ఇండియాకు షాకిచ్చాడు. రెండో బాల్‌కు ఇషాన్ అనవసర షాట్‌కు ప్రయత్నించి ఔటయ్యాడు. ఓ షాట్ పిచ్ బాల్‌తో తిలక్‌ను బోల్తా కొట్టించిన షాడ్లీ వాన్ తర్వాతి బాల్‌కే స్లో బౌన్సర్‌తో మరో హిట్టర్ శివం దూబే (0)ను డకౌట్ చేశాడు. దాంతో పవర్ ప్లేను ఇండియా 46/4తో ముగించింది. పేరున్న



హిట్టర్లంతా తడబడిన వేళ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ముందుండి నడిపించడంతో టీ20 వరల్డ్ కప్‌లో ఇండియా శుభారంభం చేసిన సంగతి తెలిసిందే. గ్రూప్‌ఎ మ్యాచ్‌లో టీమిండియా 29 రన్స్ తేడాతో అమెరికాను ఓడించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్‌కు వచ్చిన ఇండియా 20 ఓవర్లలో 161/9 స్కోరు చేసింది. కెప్టెన్ సూర్య (84 నాటౌట్)కు తోడు తిలక్ వర్మ (25), ఇషాన్ కిషన్ (20) ఫర్వాలేదనిపించారు. అమెరికా బౌలర్లలో షాడ్లీ వాన్ షాల్క్‌విక్ (4/25) సత్తా చాటాడు. ఛేజింగ్‌లో యూఎస్ టీమ్ 20 ఓవర్లలో 132/8 స్కోరు చేసి ఓడింది.

# ఇది ఐసీసీకి భారీ విజయం: పాక్ యూటర్న్‌పై బీసీసీఐ ఫస్ట్ రియాక్షన్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్‌లో ఇండియాతో మ్యాచ్ ఆడే విషయంలో పాకిస్తాన్ యూటర్న్ తీసుకున్న సంగతి తెలిసిందే. బంగ్లాకు మద్దతుగా టీ20 వరల్డ్ కప్‌లో భారత్‌తో మ్యాచ్‌ను బాయ్ కాట్ చేస్తామన్న పాక్.. ఐసీసీ చర్చలు జరపడంతో దారిలోకి వచ్చింది. బాయ్ కాట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని ఇండియాతో మ్యాచ్ ఆడేందుకు అంగీకరించింది. దీంతో ఇండియా, పాక్ మ్యాచ్‌పై నెలకొన్న నీలినీడలు తొలగిపోయాయి.

తాజాగా ఈ అంశంపై బీసీసీఐ స్పందించింది. షెడ్యూల్ ప్రకారం పాకిస్తాన్ మ్యాచ్ ఆడేందుకు ఒప్పుకోవడం సంతోషంగా ఉందని పేర్కొంది. ఇది ఐసీసీ సాధించిన భారీ విజయమని బీసీసీఐ అభివర్ణించింది. ఈ మేరకు బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా మీడియాతో మాట్లాడుతూ.. ఐసీసీ, పీసీబీ, బీసీబీ మధ్య జరిగిన చర్చల ఫలితం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

వ్యక్తిగత అంశాలను పక్కనబెట్టి క్రికెట్‌కు ప్రాధాన్యత ఇవ్వడానికి ఇది మంచి పరిష్కారమని అన్నారు. ఈ ఇష్యూపై ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించి యధావిధిగా మ్యాచ్ జరిగేలా కృషి చేసిన ఐసీసీకి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. పాకిస్తాన్‌ను చర్చల పట్టికలోకి తీసుకువచ్చి 2026, ఫిబ్రవరి 15న షెడ్యూల్ ప్రకారం ఇండియా, పాక్ మ్యాచ్ జరిగేలా చేయడం ఐసీసీ సాధించిన అతి పెద్ద విజయమని ప్రశంసించారు. ఫిబ్రవరి 15న కొలంబోలో ఇండియా, పాక్ మ్యాచ్ యధావిధిగా జరుగుతుందని.. ఇది క్రికెట్ ప్రియులందరికీ శుభవార్త అని అన్నారు. షెడ్యూల్ ప్రకారం మ్యాచులు జరగనుండటంతో ఇండియా, శ్రీలంక వేదికలుగా జరుగుతోన్న ఈ వరల్డ్ కప్ గ్రాండ్ సక్సెస్ అవుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ‘ఓ రోమియో‘ కోసం తమన్నా, విక్రాంత్ మాస్సే త్యాగం!



మంగళ మ్యాజిక్ కోసం అభిమానులకు ఆశికా రంగనాథ్ కృత్జ్ఞతలు తెలిపారు

ముంబయి అండర్ వరల్డ్ డాన్‌ల రియల్ స్టోరీస్‌లతో రూపొందిన బుక్ -మాఫియా క్వీన్స్ ఆఫ్ ముంబయి-. దీని ఆధారంగా ఇప్పటికే సంజయ్ లీలా భన్సాలీ -గంగుబాయి కతియావాడి-ని రూపొందించిన సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. మరోసారి ఇదే బుక్‌ని ఆధారం చేసుకుని విశాల్ భరద్వాజ్ మరో గ్యాంగ్‌స్టర్ స్టోరీని తెరపైకి తీసుకొస్తున్నారు అదే -ఓ రోమియో-. షాహీద్ కపూర్ హీరోగా నటించాడు. -యానిమల్- ఫేమ్ త్రిప్తి దిమ్రీ హీరోయిన్. ఫిబ్రవరి 13న భారీ స్థాయిలో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలోని కీలక పాత్రల్లో విలక్షణ నటుడు నానా పటేకర్, తమన్నా, దిషా పటానీ, అవినాష్ తివారీ, ఫరీదా జలాల్ నటిస్తున్నారు. మరో కీలక అతిథి పాత్రలో -12వ్త ఫెయిల్- ఫేమ్ విక్రాంత్ మాస్సే నటిస్తున్నాడు. ముంబయి అండర్ వరల్డ్ డాన్ ఉస్తారాగా షాహీద్ కపూర్ నటించగా, అతని ప్రేయసి అఫ్షాగా త్రిప్తి దిమ్రీ నటించింది. ఇటీవల ఉస్తారా కుమార్తె అభ్యంతరాలు చెప్పడం, కోర్టును ఆశ్రయించడంతో వివాదంలో చిక్కుకున్న ఈ సినిమా ఎట్టకేలకు అన్ని అడ్డంకుల్ని అధిగమించి ఫైనల్‌గా రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ ట్రైలర్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. తొలి సారి దర్శకుడు విశాల్ భరద్వాజ్ రా అండ్ రస్టిక్ కంటెంట్‌తో చేసిన ఈ మూవీ ఇప్పటికే



చాక్లెట్ లేదా ఎస్ప్రెస్సో? సాక్షి మాలిక్ యొక్క సిజ్లింగ్ మిర్రర్ మూమెంట్





బాలీవుడ్ ట్రేడ్ వర్గాలతో పాటు మేకర్స్‌లోనూ హాట్ టాపిక్‌గా మారింది. ఇదిలా ఉంటే సినిమా రిలీజ్‌కి సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఇప్పటికే మేకర్స్ ప్రయోషన్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ మూవీలో నటించిన తమన్నా, విక్రాంత్ మాస్సేలకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం నెట్టింట ట్రెండ్ అవుతోంది. ఈ మూవీలో తమన్నా కీలక పాత్రలో నటిస్తుండగా, విక్రాంత్ మాస్సే కీలక అతిథి పాత్రలో కనిపించనున్నాడు.

అయితే ఈ క్యారెక్టర్ల కోసం ఈ ఇద్దరు స్టార్స్ ఓ త్యాగం చేశారట. ఈ విషయాన్ని దర్శకుడు విశాల్ భరద్వాజ్ స్వయంగా సినిమా ప్రమోషన్స్‌లో వెల్లడించడం గమనార్హం. ఇంతకీ విషయం ఏంటంటే ఈ మూవీలో నటించడానికి తమన్నా, విక్రాంత్ మాస్సే ఎలాంటి రెమ్యునరేషన్ తీసుకోలేదట. డైరెక్టర్ విశాల్ భరద్వాజ్, నిర్మాత సాజిద్ నదియావాలాపై ఉన్న నమ్మకంతో ఎలాంటి పారితోషికం తీసుకోలేదట. రెమ్యూనరేషన్‌లకు మాత్రం ప్రియారిటీ ఇచ్చే బాలీవుడ్‌లో తమన్నా, విక్రాంత్ మాస్సే -ఓ రోమియో- కోసం ఎలాంటి పారితోషికం తీసుకోకుండా నటించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ మూవీలో తమన్నా రబియాగా, దిషా పటానీ జూలీగా కనిపించనున్నారు. విక్రాంత్ మాస్సే మాత్రం ఓ ప్రత్యేక అతిగా క్యారెక్టర్‌లో మెరవనున్నాడు. గతంలో విశాల్ భరద్వాజ్‌కు చేసిన ప్రామిస్ కారణగానే తను పారితోషికం తీసుకోలేదని చెబుతున్నారు. ఇక తమన్నా ఈ మూవీ కోసం 12 రోజులు కేటాయించిందట. స్టోరీతో తనది కీ రోల్ కావడం, తక్కువ టైమ్ మాత్రమే ఉండటం, మంచి ఇంపాక్ట్ కలిగించే క్యారెక్టర్ కావడం, విశాల్‌భరద్వాజ్ సినిమా కావడం వల్లే తమన్నా కూడా పారితోషికం తీసుకోలేదట.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965